Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 260 Issue No : 260 | ఆదివారం Sunday | ఆగస్టు 16, 2026 16 AUGUST 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం

# స్వర్ణాంధ్ర



### అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుద్దాం


- వచ్చే 20 ఏళ్లలో ప్రపంచాన్ని గెలవాలి
- వ్యక్తిగత విజయాలు దేశ నిర్మాణంలో భాగం
- జాతీయత, దేశభక్తితో సీఎం చంద్రబాబు స్ఫూర్తిదాయక ప్రసంగం
- అమరావతిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి, పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- ప్రతిభ కనపర్చిన పోలీసులకు పతకాలు అందించిన ముఖ్యమంత్రి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌ను వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని.. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2047 స్వర్ణాంధ్ర సాధన సంకల్పం 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి జాతీయత, దేశభక్తితో కూడిన స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

"భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్ర్యం అంత తేలికగా ఒక్కరోజులో ఒక్కరి పోరాటంతో రాలేదు. దశాబ్దాల పోరాటం ఎందరో మహనీయుల బలిదానం, మరెందరో అమరవీరుల ప్రాణత్యాగం మనకు స్వాతంత్ర్యాన్ని అందించాయి. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు చూసిన స్వప్నాన్ని సాకారం చేద్దాం.

2 పేజీలో..



## నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్'

# ఇంకా ఉన్నారు

- ప్రధాని నరేంద్ర మోదీ
- సాయుధ నక్సలిజం దాదాపుగా అంతమైందన్న మోదీ
- మావోయిస్టు భావజాలం ఇంకా కొనసాగుతోందని హెచ్చరిక
- 'దిమాగీ నక్సల్స్'ను గుర్తించి ఒంటరి చేయాలని పిలుపు
- 2014లో నక్సలిజం నిర్మూలనకు నిర్ణయించామని వెల్లడి
- నక్సలిజం చివరి దశలో ఉందని ప్రధాని వ్యాఖ్య

## ట్వీట్లతోనో, స్పీచ్‌లతోనే

# ఆక్రమించలేరు..



- హర్మూజ్ జలసంధి ఇరాన్‌దే: ట్రంప్ ప్రకటనపై ఇరాన్ కౌంటర్
- హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానన్న ట్రంప్
- ట్రంప్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్ మంత్రి కాజెమ్ గరీబాబాడీ
- హర్మూజ్ పై పూర్తి నియంత్రణ తమ చేతుల్లోనే ఉంటుందని వ్యాఖ్య

అమెరికా : అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మాటల యుద్ధం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌తో జరుగుతున్న పోరులో విజయం సాధించిన అనంతరం హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

ఈ వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ శాఖ అత్యంత ఘాటుగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా మండిపడిన ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కాజెమ్ గరీబాబాడీ, ఒక సోషల్ మీడియా ట్వీట్ ద్వారానో, యుద్ధనౌకలతో బెదిరించడం ద్వారానో లేదా ఎన్నికల ఉపన్యాసాలతోనో హర్మూజ్ జలసంధిని ఎవరూ ఆక్రమించలేరని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దేనని ఆయన తేల్చి చెప్పారు.

2 లో..

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర

# పోషిస్తుంది

- డిప్యూటీ సీఎం పవన్
- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య
- వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ



ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

2 పేజీలో..



## చిన్న తప్పు కూడా

# పెద్ద నష్టం కలిగిస్తుంది

- ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం
- ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో నిర్మలా సీతారామన్ సమావేశం
- ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన
- మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల

- మిగతా 2లో..

## వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి వంటి

# వారు దొరకరు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంస

- సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ ప్రశంసల వర్షం
- వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి లాంటి నేత దొరకరని వ్యాఖ్య
- రాహుల్ గాంధీ రాముడైతే, జగ్గారెడ్డి హనుమంతుడన్న ముఖ్యమంత్రి
- నాయకులకు మార్కులు వేస్తే నాకంటే జగ్గారెడ్డికే ఎక్కువొస్తాయని వెల్లడి
- ఆయన్ను ఓడించడం సంగారెడ్డి ప్రజల దురదృష్టమంటూ వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. వెయ్యి కోట్ల రూపాయలు వెచ్చించినా జగ్గారెడ్డి వంటి నాయకుడు దొరకరని ఆయన వ్యాఖ్యానించారు. ఇవాళ సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

2 పేజీలో..





## రాష్ట్రంలో పోలీస్ రాజ్యం

# నడుస్తోంది

- ప్రశ్నించే గొంతులను నొక్కడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం
- రాజకీయాలకు అతీతంగా అందర్నీ సమానంగా చూడటమే
- బొత్స సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : స్వాతంత్ర్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో నేడు పోలీసు రాజ్యం నడుస్తోందని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతిపక్షాలపై, ప్రజలపై అక్రమ కేసులు, నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం

- మిగతా 2లో..



## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి

# బీభత్సం..

### ఐదుగురు సైనికులు గల్లంతు

- అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు వేర్వేరు విపత్తు ఘటనలు
- కొండచరియలు విరిగిపడి నలుగురు కూలీలు మృతి చెందినట్లు అనుమానం
- ఆకస్మిక వరదలో ఐదుగురు ఆర్మీ జవాన్లు గల్లంతు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం

- మిగతా 2లో..

## రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని

# దూరం పెట్టాలి



- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌ల నిర్మూలనకు మహిళలు చొరవ తీసుకోవాలి
- మహిళల ఆదాయం పెరగాలి... ఆరోగ్యం బాగుండాలి
- డ్వాక్రా మహిళల క్రమశిక్షణ దేశానికే ఆదర్శం
- స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

మహిళల ఆర్థిక సాధికారతే కుటుంబాల అభ్యున్నతికి మార్గమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళల ఆదాయం పెరగాలని.. ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుండాలని.. అప్పుడే కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను తెలుసుకుని, బాగా వెనుకబడిన కుటుంబాలను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

- మిగతా 2లో..

స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన 'స్త్రీ శక్తికి సంవత్సరం-రెట్టింపైన ఆత్మగౌరవం' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అమరావతి పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం.. తన క్యాంప్ కార్యాలయంలో వారికి తేనేటీ విందు ఇచ్చారు.



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రాంగణంలో భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘణంగా జరిగాయి.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు,ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు.అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

- మిగతా 2లో..

## చట్టబద్ధమైన పాలన, పారదర్శక

# న్యాయమే లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- చీఫ్ జస్టిస్ లీసా గిల్ పిలుపు

రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అనుభవిస్తూనే, దేశ పౌరులుగా ప్రాథమిక విధులను అంతే బాధ్యతతో నిర్వర్తించడమే మనం ఆ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు.ారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం,సామాజిక న్యాయ సూత్రాలను కాపా డటంలో న్యాయవ్యవస్థ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని జస్టిస్ లీసా స్పష్టం చేశారు.సమాజంలో వెనుకబడిన, నిరుపేద, మరియు బలహీన వర్గాల హక్కులకు భంగం వాటిల్లిన ప్రతి సందర్భంలోను కోర్టులు రక్షణ కవచంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

- మిగతా 2లో..

ప్రజాభూమి
ఆదివారం, ఆగస్టు 16, 2026


# ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం స్వర్ణాంధ్ర

2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేద్దామన్న లక్ష్యంతో పనిచేద్దాం. హక్కుల్ని, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయాలన్న ఆలోచనతో పనిచేద్దాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలి. ఈ దేశానికి మనం ఏం ఇవ్వగలం అని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. మనం ఏ పనిచేసినా దేశ భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని, సమాజహితం కోసం పనిచేయాలి. విద్యార్థి ఆవిష్కరణలతో రైతులు ప్రకృతి సాగుతో, ఉద్యోగి అంకిత భావనతో, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి. వ్యక్తిగత విజయాలన్నీ దేశ నిర్మాణంలో భాగం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్ లక్ష్యం, మనం రూపొందించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఏపీ దేశానికి బలమైన రాష్ట్రంగా ఎదగాలి. అంతా కలిసి ఐక్యంగా స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధిద్దాం. దీనికి దృఢమైన సంకల్పం చేద్దాం". అని ముఖ్యమంత్రి అన్నారు

**ప్రతిసారీ రాష్ట్రానికి సవాళ్లే :** "గత పాలనలో రాష్ట్రం ఐదేళ్ల పాటు విధ్వంసమైంది. వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఐదేళ్లు చీకటి రోజులు చూశాం. గత పాలకుల అహంకారం, అసమర్థత, అవినీతి, అరాచకంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనకబడింది. ఆర్థికంగా రాష్ట్రానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను తీసుకున్నాం. గడచిన రెండేళ్లలో ఏపీని నిలబెట్టాం. తొలి సంతకం నుంచే సంక్షేమానికి, అభివృద్ధికి, సుపరిపాలనకు అసలైన అర్థం చెప్పాం. 26 నెలల్లోనే ప్రజలకు మార్పు కనిపించేలా చేశాం. విధ్వంసం నుంచి వికాసం వైపు... సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు... అనిశ్చితి నుంచి ఆత్మవిశ్వాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ ఇదే మన లక్ష్యం. దీనికోసం 10 సూత్రాలు రూపొందించుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ మా ప్రభుత్వ విధానం. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్ల అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారం, ఈ మూడు రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాయి. పోలవరం, అమరావతి విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్, అంతర్జాతీయ పెట్టుబడులు ఇలా అన్నింటిలోనూ కేంద్రం సహకారం అందిస్తోంది. అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడంతో నేడు వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగింది. రాష్ట్రానికి గుదిబండగా మారిన గత పాలకులు చేసిన అప్పులను రీషెడ్యూలు చేసి 370 రుణాలపై వడ్డీభారం తగ్గించ గలిగాం. ఇప్పటి వరకు రూ.8,269 కోట్లు ఆదా అయ్యేలా చర్యలు చేపట్టాం. 26 నెలల్లో రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమానికి రూ.1.34 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. పేదల జీవన ప్రమాణాల్ని పెంచేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. మెగా డీఎస్సీకి అడ్డంకులు సృష్టించినా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ చేస్తాం. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. యువత ప్రతిభకు ఆకాశమే హద్దు వారి ఆవిష్కరణలకు ప్రపంచం జై కొట్టాలి." అని సీఎం అన్నారు

**రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ :** "పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెంచేందుకు 28 కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. దీంతో 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఒక ఏడాదిలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి రావడం మనపై నమ్మకాన్ని పెంచింది. రెండేళ్లలో ఎఫ్‌డిఐ ఆరున్నర రెట్లు పెరిగింది. గూగుల్ ఏఐ డాటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జెఎస్ డబ్ల్యు స్టీల్, దాల్మియా సిమెంట్, ఎఎం గ్రీన్ అమోనియా, హీరో, రాయల్ ఎన్ ఫీల్డ్, స్వర్ణగిరి గోల్డ్ మైన్ వంటి అనేక ప్రాజెక్టులు వచ్చాయి..95 వేల కోట్ల విలువైన బిపిసిఎల్ వంటి భారీ ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో 36 రోజుల్లోనే అమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ ప్రభుత్వ లక్ష్యం. దీని కోసం అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 138 పార్కులకు శ్రీకారం చుట్టాం. సమాజంలో ప్రతీ వర్గానికి న్యాయం జరిగేలా చూస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నాం. నాణ్యమైన విద్యతో విద్యార్థుల భవితకు పునాదులు వేస్తున్నాం. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో సంజీవని తీసుకువచ్చాం. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుంది. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటి వరకూ రూ.1,631 కోట్లు వ్యయం చేసి పేదల్ని ఆదుకున్నాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతిరైతుకూ 20 వేలు అందిస్తున్నాం. పొగాకు, కోకో, మామిడి రైతులను మద్దతు ధరతో ఆదుకున్నాం. వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీతో సహకారం అందిస్తున్నాం. లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తున్నాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుడతాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేస్తాం. ఆక్వా రంగాన్ని మరింత బలోపేతం చేసేలా చెరువులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తున్నాం. "అని సీఎం వివరించారు.

**అభివృద్ధి పథం వైపు ఏపీ :**

"రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనేది మా లక్ష్యం. 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల వెలిగొండ. త్వరలోనే ఆ కలను ఫేజ్ 1 ప్రారంభంతో నిజం చేసుకుంటున్నాం. వంశధార--నాగావళి నదుల అనుసంధానం 73 శాతం పూర్తి చేశాం. నేరడి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని ముందుకు తీసుకు వెళ్తున్నాం. అనకాపల్లికి త్వరలో గోదావరి జలాలు తెస్తాం. పోలవరం ప్రాజెక్టులో 89 శాతం పనులు పూర్తి చేశాం. వచ్చే ఏడాది పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడుపుతున్నాం. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను శరవేగంగా నిర్మిస్తున్నాం. జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం ఉప్పాడలో ఆధునిక ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నాం. ఉత్తరాంధ్రలో అల్లూరి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభించాం. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు..రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హార్బర్లు, హైవేలు, రైల్వే లేన్లతో రాష్ట్రం లాజిస్టిక్స్ కు హబ్ అవుతుంది. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టాం. బ్లూ గ్రీన్ సిటీగా డీప్ టెక్ క్యాపిటల్ గా, కార్బన్ న్యూట్రల్, నో పోల్ సిటీ గా అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిర్మితం అవుతుంది. స్థానిక పాలనలో ఏపీ దేశానికే ఆదర్శం. పల్లెపండుగ, అడవి తల్లి బాట కింద గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేపట్టాం. ఏపీని 50 శాతం గ్రీన్ కవర్ తెచ్చేలా ప్రయత్నం చేస్తున్నాం. చెత్తపన్ను రద్దు చేసి లెగసీ వేస్ట్ తొలగించాం. స్వచ్ఛరథం వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టాం. విద్యుత్ రంగంలోనూ వెలుగులు తెచ్చాం. ట్రూ డౌన్ చేసి ట్రూ అప్ భారాన్ని భరిస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో 112 గిగావాట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం." అని సీఎం వెల్లడించారు.

**ప్రజలే ఫస్ట్ విధానం :** "మహిళా సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వయం బ్రాండ్ పేరిట వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నాం. ఏపీలో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వటం ద్వారా పెట్టుబడులు సాధిస్తున్నాం. రెండేళ్లలో రూ.19,390 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. బీచ్ టూరిజం, టెంపుల్, హోమ్ స్టేలను ప్రోత్సహిస్తున్నాం. ప్రజలకు పాలన దగ్గర చేసేందుకు మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశాం. అన్నమయ్య జిల్లాకు మదనపల్లెను కేంద్రంగా మార్చాం. వారసత్వంగా వ చ్చిన ఆస్తులు, భూమిపై హక్కులు కాపాడేలా రెవెన్యూలో సంస్కరణలు తెచ్చాం. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నాం. ఉచిత ఇసుక విధానంతో నిర్మాణ రంగాన్ని బలోపేతం చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, నాలా చట్టాన్ని రద్దు చేశాం. నకిలీ మద్యం బ్రాండ్లకు చెక్ పెట్టాం. ఎక్సైజ్ రంగాన్ని ప్రక్షాళన చేశాం. ప్రజలే ఫస్ట్ నినాదంతో పీపీపీకి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించాం. రాష్ట్రంలో ఆధ్యాత్మికత ను పెంచేందుకు ప్రసిద్ధ పుణ్య క్షేత్రాల పవిత్రతను కాపాడేలా చర్యలు చేపట్టాం. ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానం అనుసరిస్తున్నాం. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటాం. 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ద్వారా గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాం. రాష్ట్రంలో అవకాశాలను అందిపుచ్చుకుని ఏపీని స్వర్ణాంధ్రగా మారుద్దాం. దేశం గర్వించేలా రాష్ట్రాన్ని నిర్మిద్దాం". అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అంతకు ముందు ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్సీసీ, స్కౌట్స్ విద్యార్థుల కవాతు నిర్వహించి సీఎం కు గౌరవ వందనం సమర్పించాయి. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీఎం పోలీసు మెడల్స్‌ను అలంకరించారు.



## నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు

**న్యూఢిల్లీ :** దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని అన్నారు. అయితే సాయుధ నక్సల్స్ అంతమైనా వారి భావజాలం పూర్తిగా అంతం కాలేదని పేర్కొన్నారు. మావోయిస్టు ఆలోచనా విధానం ఉన్న కొందరు సంస్థలు, వ్యవస్థల్లోకి చొరబడి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నామని మోదీ తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు నక్సలిజం దేశంలోని అనేక ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. యువత, కుటుంబాలు, భద్రతా బలగాలు ఈ హింసతో తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. తుపాకీ భయంతో ప్రజలను బందీలుగా మార్చిన పరిస్థితులు ఉండేవని, రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచేందుకు మావోయిస్టులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రస్తుతం నక్సలిజం చివరి దశలో ఉందని, పూర్తిగా నిర్మూలించే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. సాయుధ నక్సలిజంపై పోరాటంతోనే తమ పని పూర్తికాదని మోదీ స్పష్టం చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు హింస, అరాచకాన్ని ప్రోత్సహించేందుకు వివిధ మార్గాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే ఇలాంటి వారిని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా నక్సలిజం నిర్మూలనను ప్రశంసించారు. దశాబ్దాలుగా దేశానికి తీవ్ర సవాలుగా ఉన్న నక్సలిజాన్ని అంతం చేయడం గొప్ప విజయమని అన్నారు. గతంలో నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుగ వంటి కార్యక్రమాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెరగడం మార్పునకు నిదర్శనమని తెలిపారు.

## చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్‌లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్-ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా-పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.

## చట్టబద్ధమైన పాలన, పారదర్శక న్యాయమే లక్ష్యం




సామాన్యుడికి సైతం అత్యంత తక్కువ ఖర్చుతో పారదర్శకంగా వేగవంతమైన న్యాయం అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన పాలనను, రాజ్యాంగ విలువలను నిలబెట్టే ఈబృహత్తర ప్రయాణంలో న్యాయమూర్తులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు ఒకరికొకరు సమన్వయంతో అంకిత భావంతో పనిచేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ సూచించారు. ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసేలా మన సేవలు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది 4 లోక్ అదాలత్‌ల ద్వారా ఏకంగా 13,95,017 కేసులను సామరస్యంగా పరిష్కరించామని జస్టిస్ లీసా గిల్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపీ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి,ఏపీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్ వాసిరెడ్డి తదితరులు ఈసందర్భంగా ప్రసంగించారు. ఈవేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తులు,రిజిస్ట్రార్ జనరల్, పలువురు రిజిస్ట్రార్లు, బార్ కౌన్సిల్ ప్రతినిధులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని దూరం పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి**

వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చదువుకుంటే మెరుగైన ఆలోచనలు వస్తాయని.. మంచి ఆలోచనలు వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం అన్నారు. అందుకే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజారోగ్యం మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని.. ప్రజలు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య అలవాట్లపైనా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సంజీవని వంటి కార్యక్రమాలతో ప్రజారోగ్యాన్ని కాపాడుతున్నామని చెప్పారు. మహిళలను ఒకప్పుడు చిన్నచూపు చూసేవారని... ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చంద్రబాబు అన్నారు. మహిళలే ఎక్కువగా సంపాదించే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. డ్వాక్రా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని అన్నారు. దీనికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు ఉద్యమానికి తానే శ్రీకారం చుట్టాననే విషయాన్ని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ప్రస్తుతం డ్వాక్రా సంఘాల ద్వారా సుమారు రూ.25 వేల కోట్ల పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉందని తెలిపారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మహిళలు క్రమం తప్పకుండా తిరిగి చెల్లిస్తున్నారని ప్రశంసించారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలు ఎగవేస్తున్న పరిస్థితుల్లో.. డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లిస్తున్నారని కొనియాడారు. పీ4 విధానం ద్వారా పేద కుటుంబాలకు చేయూతనిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**'అను నేను' సంకల్పంతో ముందుకు..**పతి ఒక్కరూ 'అను నేను' అనే సంకల్పంతో తమ కుటుంబాన్ని, తమ గ్రామాన్ని, తమ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్న సంతృప్తితో ఆగిపోకుండా.. వాటిని ఆధారంగా చేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మహిళలు ఉద్యోగాలు, వ్యాపారాలు, స్వయం ఉపాధి రంగాల్లో మరింత ముందుకు రావాలని సీఎం ఆకాంక్షించారు. రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని నియంత్రించామని.. ఇప్పుడు గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం చెప్పారు. గంజాయి నిర్మూలనకు డ్వాక్రా సంఘాలు చొరవ తీసుకోవాలని సూచించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని మహిళలు ఒక కంట కనిపెడుతూ ఉండాలని అన్నారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని సమాజంలో అశాంతి సృష్టించే వారిని దూరంగా పెట్టే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోంది

ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అప్రజాస్వామిక, పక్షపాత విధానాలపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ పథకాలను రాజకీయ కోణంలో చూడటం, అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకలను నొక్కాలని చూడటం బ్రిటిష్ పాలనను తలపిస్తోందని విమర్శించారు. పౌరులకు స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం, సమానత్వపు హక్కులు ఏ ముఖ్యమంత్రో ఇచ్చినవి కావని, అవి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులని ఆయన అధికార పక్షానికి స్పష్టం చేశారు. ఎన్నికలు జరిగినంత మాత్రాన ప్రజాస్వామ్యం పూర్తికాదని, ఎన్నికల మధ్యకాలంలోనూ ప్రజల గొంతుకు విలువ, ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారికి రక్షణ, ప్రతి అర్హుడికి సంక్షేమం అందినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్య స్ఫూర్తి సాకారమవుతాయని అన్నారు. నిజమైన స్వాతంత్ర్యం, అభివృద్ధి అంటే కేవలం కాంక్రీటు భవనాలు, రోడ్లు నిర్మించడం కాదని.. పేదవాడికి ఉచిత విద్య, మెరుగైన వైద్యం, రైతులకు భరోసా, మహిళలకు భద్రత, యువతకు ఉపాధి లభించిన రోజే సమాజానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లని ఆయన ఉద్ఘాటించారు. పాలకుల అధికారం శాశ్వతం కాదని, కేవలం ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మాత్రమే శాశ్వతమని గుర్తుచేస్తూ.. పోలీసు వ్యవస్థ అధికార పార్టీ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల రక్షణ కోసం పనిచేయాలని ఆయన హితవు పలికారు. సమాజంలో వివక్ష, అణచివేత, పేదరికం లేని వ్యవస్థను నిర్మించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల పక్షాన నిలబడి, వారి హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం రాజీలేని పోరాటం సాగిస్తుందని ఉద్ఘాటిస్తూ రాష్ట్ర ప్రజలకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే మత్స్యలింగం, పార్టీ నాయకులు దొంతిరెడ్డి వేమారెడ్డి, టీజేఆర్ సుధాకర్ బాబు, నలమారు చంద్రశేఖర్ రెడ్డి, కనకారావు, వేల్పుల రవికుమార్, పుత్తా శివ శంకర్, నారాయణమూర్తి, హర్షవర్ధన్ రెడ్డి, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం..

**అరుణాచల్ ప్రదేశ్ :** అరుణాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. శుక్రవారం సాయంత్రం వేర్వేరు జిల్లాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతవగా, నలుగురు కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడమే ఈ దుర్ఘటనలకు ప్రధాన కారణం. దిబాంగ్ వ్యాలీ జిల్లాలోని పసు పానీ ఆర్మీ క్యాంపులో ఈ ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం కారణంగా వచ్చిన ఆకస్మిక వరద, 5వ గ్రెనేడియర్‌కు చెందిన రెండు షెల్టర్లను ముంచెత్తింది. ఈ వరద ఉద్ధృతిలో ఏడుగురు సైనికులు కొట్టుకుపోగా, వారిలో ఇద్దరిని సిబ్బంది సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మరో ఐదుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు, అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. కియోజరింగ్-బయాచింగ్ రహదారి నిర్మాణ పనుల వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ శిథిలాల కింద పలువురు చిక్కుకోగా, నలుగురు కార్మికులు మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ఈ రెండు ఘటనల సమాచారం అందిన వెంటనే, సమీపంలోని పోస్టుల నుంచి సహాయక బృందాలు రంగంలోకి దిగి గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి.





## ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు..

ఇరాన్ విధించిన షరతులను అంగీకరించే వరకు జలసంధిని మూసివేయడం లేదా తెరవడం పూర్తిగా ఇరాన్ కమాండ్ నియంత్రణలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా జరిగే ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది

అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెయ్యి కోట్లు ఇచ్చినా జగ్గారెడ్డి వంటి వారు దొరకరు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని శ్రీరాముడు అనుకుంటే, జగ్గారెడ్డి ఆయనకు హనుమంతుడి వంటి వారని అభివర్ణించారు. "నాయకులకు మార్కులు వేస్తే నాకంటే జగ్గారెడ్డికే ఎక్కువ వస్తాయి. అలాంటి నాయకుడిని ఓడించడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టం" అని సంగారెడ్డి ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ జగ్గారెడ్డి నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ పనిచేస్తున్నారని రేవంత్ రెడ్డి కొనియాడారు. "కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు ఆయన. ఇక్కడ పరిస్థితులు ఎలా ఉన్నా, జగ్గారెడ్డి కచ్చితంగా ప్రజా జీవితంలోనే ఉండాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఇంద్రకీలాద్రిపై ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..










### జాతీయ పతాకావిష్కరణ చేసి వార్షిక ప్రగతి నివేదిక సమర్పించిన ఈవో వి.కె.శీనా నాయక్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘ న ంగానిర్వహించ బ డ్డాయి. ఆ ల య రాజ గోపురం ప్రాంగణంలో కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆలయ భద్రతా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, గత ఏడాది కాలపు వార్షిక ప్రగతి నివేదికను సమర్పించారు. దేవస్థానం నివేదిక – ముఖ్యాంశాలు:భక్తుల సంతృప్తిలో అగ్రస్థానం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్ఎస్ ఐ.వి.ఆర్.ఎస్ ) సర్వేల్లో దేవస్థానం భక్తుల సంతృప్తి స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఈవో తెలిపారు. గత 10 సంవత్సరాలగా రథం సెంటర్‌లో దేవస్థానం భూమి ఆక్రమణలో ఉండగా, అవి తొలగించి భక్తుల సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రికార్డు స్థాయి ఉత్సవాలు: దసరా మహోత్సవాల్లో 18 లక్షల మందికి పైగా భక్తులకు విస్తృత వసతులు కల్పించామని, గత దశాబ్ద కాలంలోనే అత్యధికంగా ముగిసిన ఆషాఢ మాసంలో 6 లక్షలకు పైగా భక్తులు సారె సమర్పించారని పేర్కొన్నారు. 250 మందికి పైగా చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించామని తెలిపారు.అభివృద్ధి పనులు & డిజిటల్ సేవలు: నూతన లడ్డూ పోటు భవనం, నూతన అన్నప్రసాద భవనం నిర్మాణ పనులు పూర్తి దశకు చేరాయని, పవిత్ర కృష్ణానది హారతులకు శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ సేవలు, కియోస్కులు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) సందేశం:కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ సహ కారంతో ఇంద్రకీలాద్రికి వచ్చే ప్రతి సామాన్య భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.50 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాల బహుకరణ:విధుల్లో విశేష ప్రతిభ, అంకితభావం కనబరిచిన దేవస్థానంలోని వివిధ విభాగాలకు చెందిన 50 మంది సిబ్బందికి ఆలయ చైర్మన్ మరియు ఈవో గార్లు ప్రోత్సాహక ప్రశంసా పత్రాలను అంద జే శారు. ప్రశంసా పత్రాలు పొందిన వారిలో అర్చ కులు, కార్యాలయ సిబ్బంది, ఇంజనీరింగ్, సెక్యూరిటీ, శానిటేషన్ (పారిశుద్ధ్యం), కేశఖండన శాల మరియు వేద పాఠశాల సిబ్బంది ఉన్నారు. ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డులు అందుకోవడంతో సిబ్బందిలో హర్షం వ్యక్తమైం ది.ఈ కార్యక్రమంలో వాగ్దేవి కూచిపూడి నృత్యా లయ, విజయవాడ విద్యార్థులు నృత్యాచార్య సప్పశివకుమార్ ఆధ్వర్యంలో కళా ప్రదర్శన చేసారు. సంప్రదాయపాఠశాల, గాంధీ నగర్ విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు.ఈ వేడుకల్లో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, టి. హరికృష్ణ, టి. రమాదేవి, ఎస్. సరిత, ఆలయ వైదిక కమిటీ స భ్యులు, ఇంజనీరింగ్ మరియు పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మ ఆలయ ఈఓ, వి.కె. సీనా నాయక్‌కు విశిష్ట పురస్కారం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (ఇంద్రకీలాద్రి) కార్యనిర్వహణాధికారి వి.కె శీన నాయక్ ప్రతిష్టాత్మక ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో వైభవంగా జరిగిన జిల్లా స్థాయి వేడుకల వేదికపై, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆయన ఈ మెరిటోరియస్ సేవా ప్రశంసా పత్రాన్ని స్వీకరించారుభక్తుల సేవలు, ఆలయ అభివృద్ధికి దక్కిన గుర్తింపుదుర్గగుడి ఈఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి శీనా నాయక్ భక్తుల సౌకర్యార్థం వినూత్నమైన మార్పులు తీసుకువచ్చారు. ముఖ్యంగా ఇంద్రకీలాద్రిపై రద్దీ నియంత్రణ నిరంతర భద్రతా పర్యవేక్షణ, శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు ప్రణాళికలు, ఆలయ పరిసరాల ఆధునీకరణలో ఆయన చూపిన చొరవను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించింది. భక్తుల పట్ల కఠినమైన జవాబుదారీతనం అమలు చేయడం, సేవా దృక్పథాన్ని పెంచడంలో ఆయన చేసిన ఉత్తమ పరిపాలనా సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు , జిల్లా పోలీస్ కమిషనర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈఓ శీనా నాయక్ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం పట్ల ఆలయ అధికారులు, అర్చక సిబ్బంది భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశ్చిమ వైసిపి కార్యాలయం వద్ద ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



### జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి వెలంపల్లి, జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బ్రాహ్మణ వీధిలో గల పశ్చిమ వైసిపి కార్యాలయం వద్ద భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ పాల్గొని నాయకులు, కార్యకర్తల సమక్షంలో వారు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన ఎందరో అమరవీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛా భారతం అని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, రా జ్యాం గం కల్పించిన హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు.

సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయడమే నిజమైన దేశభక్తి అని ఆయన స్పష్టం చేశారు.ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు పార్టీ శ్రేణులు ప్రజల్లోనే ఉంటూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం తమ గళాన్ని బలంగా వినిపిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ చైర్మన్ లు బండి పుణ్యశీల, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, క్లస్టర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అతిపెద్ద జాతీయ జెండా ఏర్పాటు దేశభక్తికి స్ఫూర్తిదాయకం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



అతిపెద్ద జాతీయ జెండా ఏర్పాటు దేశ భక్తికి స్ఫూర్తిదాయకమని అవనిగడ్డ నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కొనియాడారు.నాగాయలంక శ్రీరామ పాదక్షేత్ర ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అతిపెద్ద 112 అడుగుల జాతీయ జెండాను 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆవిష్కరించారు.అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి విక్కుర్తి వెంకట శ్రీనివాస్ శనివారం జిల్లాలోనే అతిపెద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.



పవిత్ర కృష్ణానది పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున వివిధ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నేతలు, గ్రామస్తులు, విద్యార్థులు హాజరవ్వగా రెపరెపలాడే మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రతి ఒక్కరిలో జాతీయ భావం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు మాట్లాడు తూ...కూటమి ప్రభుత్వ పాలనలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. సమరయోధుల చరిత్ర తెలుసుకుని నేటి యువత దేశభక్తితో దేశం గర్వించే విధంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.జాతీయ జెండా ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించిన సూర్య నాయుడును విక్కుర్తి ప్రత్యేకంగా అభినందించారు. దేశ ప్రజలకు విక్కుర్తి 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.భారీ జాతీయ పతాకానికి ఆర్థిక సహకారం అందించిన సూర్య నాయుడును విక్కుర్తి ప్రత్యేకంగా అభినందించడంతోపాటు ఘనంగా సత్కరించారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టి బాబు,టిడిపి నేత విక్కుర్తి రాంబాబుతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

### సర్వమత ప్రార్థనలతో వెలంపల్లి బర్త్‌డే వేడుకలు ప్రారంభం..



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు విజయవాడ పశ్చి మ ని యోజ క వ ర్గంలో అత్యంత ఘనంగా పండుగ వాతావరణంలో జరిగాయి. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల గుండెల్లో వెలంపల్లి స్థానం పదిలమని నిరూపిస్తూ తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తల కోలాహలంతో బ్రాహ్మణ వీధిలోని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం కిటకిటలాడింది.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలిత సర్వమత ప్రార్థనలతో ప్రారంభమైన జన్మదిన వేడుకలలో ముఖ్య నాయకుల సమక్షంలో వెలంపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, గజమాలలతో అభిమానాన్ని చాటుకున్నారు. "పశ్చిమ ముద్దుబిడ్డ"గా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే వెలంపల్లికి ప్రజల నుంచి, పార్టీ శ్రేణుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. విద్యార్థులకు పుస్తకాలు, వాటర్ బాటిల్స్, బిస్కెట్లు, కూల్ డ్రింక్స్, మహిళలకు చీరలు పంపిణి చేసారు.

ఈ జన్మదిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులతో పాటుగా ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, నగర మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ చైర్మన్ లు బండి పుణ్యశీల, కర్నాటి రాంబాబు, మనోజ్ కొఠారి, గౌస్ మొహిద్దీన్, మాజి కార్పొరేటర్లు, వివిధ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, క్లస్టర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని వెలంపల్లికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఉదారత



### సత్తెనపాలెం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

### పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్, కూలింగ్ వాటర్ క్యాన్ విరాళం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తాళ్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సత్తెనపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను సమకూర్చి తమ ఉదారతను చాటుకున్నారు.విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి అను కూలంగా భోజనం ప్లేట్లు, తాగునీటి గ్లాసులను పంపిణీ చేశారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రమైన, చల్లని తాగునీరు అందించే లక్ష్యంతో వాటర్ ప్యూరిఫైయర్ మరియు కూలింగ్ వాటర్ క్యాన్‌ను బహుకరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా, వారికి పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ చిన్నపాటి సాయం అందించామని తెలిపారు. చదువుతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం పిల్లలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ సేవా కార్యక్రమంలో తాళ్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బోట్ల రాము, నార్త్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టా మోహన్ నాంచారయ్య, నార్త్ మండల రైతు విభాగం అధ్యక్షుడు గడిదేశి రాజు, నార్త్ మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడు గడిదేసి బాలజేసు, మండల పార్టీ ప్రచార విభాగం కార్యదర్శి ఈవన శ్రీనివాసరావుతో పాటు గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాతృసంస్థపై 'పూర్వ' ప్రేమ.. ₹2.25 లక్షల ఫర్నిచర్ బహుకరణ



### 46 ఏళ్ల తర్వాత మచిలీపట్నం హిందూ హైస్కూల్ పూర్వ విద్యార్థుల అపురూప కలయిక పాఠశాలకు 30 బెంచీలు, టేబుళ్లు అందజేత

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తాము చదువుకుని, సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి పునాది వేసిన మాతృసంస్థ రుణం తీర్చుకునేందుకు ఆ పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. మచిలీపట్నంలోని ప్రముఖ హిందూ హైస్కూల్‌లో 1977-80 బ్యాచ్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం తమ పాఠశాలకు ₹2,25,000 విలువైన ఫర్నిచర్‌ను బహుమతిగా అందించారు.ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకటై, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు బాధ్యతగా శ్రీకారం చుట్టారు. విద్యార్థుల సౌకర్యార్థం రూ. 2.25 లక్షల వ్యయంతో తయారు చేయిం చిన 30 జతల బెంచీలు, టేబుళ్లను హెచ్ఎంకు అందజేశారు. స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులు మామిడి మురలీకృష్ణ, లంకిశెట్టి బాలాజీ, లంక శాస్త్రి, పిసపాటి శర్మ, రమణ, మామిడి జయ పాఠశాలకు విచ్చేసి ఈ ఫర్నిచర్‌ను బదిలీ చేశారు.మాతృసంస్థ రుణం తీర్చుకోవడమే అసలైన ఆనందం!ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. "సుమారు 46 సంవత్సరాల క్రితం మేము చదువుకున్న విద్యాసంస్థకు ఈ చిన్న సహాయం చేయడం ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇచ్చింది. మా ఎదుగుదలకు కారణమైన పాఠశాలకు ఏదో ఒక రూపంలో సహాయపడటం మా బాధ్యతగా భావించాం" అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు పాలకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల ఉదారతను పాఠశాల యజమాన్యం, అధ్యాపక బృందం కొనియాడారు.

## తాళ్లపాలెం జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన విద్యా కమిటీ చైర్మన్ మన్యం వెంకటేశ్వరరావు



మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (ZPHS) 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15 శనివారం నాడు ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో, వేడుకగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మన్యం వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత స్థానా లకు చేరుకుని గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రామ ప్రము ఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరిగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## మచిలీపట్నంలో 'గోవింద బ్రాండ్ హబ్' ఘన ప్రారంభం




### ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన స్మైలీ మోహన్ పురుషుల కోసం నయా ట్రెండీ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్న షాప్ అధినేత జొన్నల గంగాధర్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఫ్యాషన్ రంగానికి సరికొత్త చిరునామాగా 'గోవింద బ్రాండ్ హబ్' బట్టల షాపు శనివారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్మైలీ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి షాపును లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ అధినేత జొన్నల గంగాధర్ మాట్లాడుతూ... మచిలీపట్నం యువత మరియు ఫ్యాషన్ అభిరుచులకు అనుగుణంగా సరికొత్త మోడల్స్, లేటెస్ట్ డిజైన్ల బ్రాండెడ్ వస్త్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. నాణ్యమైన క్వాలిటీ, రీజనబుల్ ధరలతో ప్రతి ఒక్కరికీ నచ్చేలా వెరైటీ కలెక్షన్స్ సిద్ధం చేశామన్నారు. పండగలు, శుభకార్యాలు, మరియు డైలీ వేర్‌కు సంబంధించిన అన్ని రకాల బట్టలు తమ వద్ద లభిస్తాయని, పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానికులు మరియు మిత్రులు పాల్గొని షాప్ అధినేత జొన్నల గంగాధర్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాభూమి

## ఏలూరు,పశ్చిమగోదావరిజిల్లా 4

ఆదివారం 16,ఆగస్ట్ 2026


## పాఠశాల విద్యార్థి ని లకు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫామ్ పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**




పాలకొల్లు యునైటెడ్ కాపు వనితసర్వీస్క్లబ్ఆధ్వర్యంలో 80 స్వతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా బి వి ఆర్ ఎం గర్ల్స్ హైస్కూల్లో 16 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సుమారు20వేల రూపాయలు ఖర్చు చేసి పూర్తిస్థాయి యూనిఫామ్ ( స్కౌట్ బ్యాడ్జెస్, బెల్ట , స్కార్ఫ్ మరియు ఓబెల్డొ ) పాలపర్తి సురేష్ వెంకటలక్ష్మి దంపతులుబహుకరించారు,. ఈ కార్యక్రమంలో స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు పాల్గొని కౌంటింగ్ స్ఫూర్తిని చాటారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు వై ప్రభాకర్ శాస్త్రి మాట్లాడుతూ పూర్వం నుండి ఉన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ 2025 –2026 విద్యా సంవత్సరంలోపునరుద్ధరించటం జరిగినదని, విద్యార్థులు స్కార్ఫ్ ధరించి ప్రథమ, ద్వితీయ సోఫాన్ పూర్తి చేసుకున్నారని స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు లేకపోయినా ఆ బాధ్యతను యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ వారు తీసుకోవడం వారి మానవత్వానికి మచ్చుతునకగా పేర్కొన్నారు.క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహన్రావు మాట్లాడుతూ....ఇదేదో కేవలం గొప్ప కోసం చేస్తున్నది కాదని ప్రపంచ మానవసేవ యూకేసి ధర్మ సిద్ధాంతముగా అభివర్ణించారు. అసిస్టెంట్ గవర్నర్ జక్కంపూడి మదన్ గారు మాట్లాడుతూ స్కూల్ ఆవరణ అద్భుతంగా ఉన్నదని మంచి మంచి శక్తులతో వాతావరణ కల్పించారని ఎంతో మెచ్చుకోవడం జరిగింది. రీజనల్ చైర్ పర్సన్ మంగిన అరుణ ఎర్రం శెట్టి వెంకటరత్నం గారు స్వతంత్ర దినోత్సవ వేప గొప్పతనాన్ని తెలియజేశారు.క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి దేవరపు కాంచనమాల మాట్లాడుతూ....పాఠశాల విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిఫామ్ లేక ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చినదని స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు చేయూతనిస్తే భవిష్యత్తులో దేశ రక్షణకు ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సాహసం, జట్టు కృషి, ఇతరులకు సహాయం చేయడం, క్రమశిక్షణ, దేశభక్తిమరియునిజాయితీగా ఉంటారని కొనియాడారు.క్లబ్ సెక్రటరీ సిద్ది రెడ్డి శైలజ రాణిమాట్లాడుతూవిద్యతోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో ఉన్న విద్యార్థులకు ఉన్నత చదువుల్లో, ఉద్యోగాల్లో ప్రత్యేకమైన అవకాశాలు ఉంటాయనితెలియజేశారు. క్లట్రెజరర్తోట గాయత్రి మాట్లాడుతూ.స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో ఉన్న విద్యార్థులకు శారీరక శ్రమతో పాటు మంచి ఆలోచనశక్తిపెంపొందిస్తుందని, ఈ బాలబట్టులు భవిష్యత్తులో దేశ రక్షణకు ఉపయోగపడే విధంగా ఎదగాలనిఆకాంక్షించారు.స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా గ్రోత్ ఓఆర్డినేటర్ ముద్దాలశ్రీనివాస్ మాట్లాడుతూపశ్చిమగోదావరి జిల్లాలో నాన్ పిఎంసి స్కూల్లో మొట్టమొదటి స్కౌట్స్ అండ్ గైడ్స్ పునరుద్ధరించిన ఘనత యునైటెడ్ కాపు వనిత సర్వీస్ క్లబ్ చెందినదని, అడిగిన వెంటనే స్పందించిన క్లబ్ ప్రెసిడెంట్ దేవరపు కాంచనమాల కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ మెంబర్స్, పాఠశాల గైడ్ ట్రైలర్ డి సావిత్రి , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**ప్రజాభూమి, ప్రతినిధి. వేలేరుపాడు.**



80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేలేరుపాడు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సురేంద్ర,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాళ్ల లక్ష్మీదేవి, పోలీస్ స్టేషన్లో ఎస్సై నవీన్ కుమార్, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ బేతి శ్రీను, టిడిపి కార్యాలయంలో అధ్యక్షుడు అమరవరపు అశోక్, అంబేద్కర్ సెంటర్లో బుడిపిటి జాన్ బాబు, ఇందిరా గాంధీ బొమ్మ వద్ద కొల్లూరు సత్తిపండు, పతాకాలను ఎగురవేశారు. ఇదే విధంగా సచివాలయాల్లో సెక్రెటరీలు, పాఠశాలల్లో చైర్మన్లు, పతాక ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు విరివిగా పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా భవానీకి అవార్డు

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లి మండల వ్యవసాయ అధికారిణి, సహాయ వ్యవసాయ సంచాలకురాలు భవానీకి ఏలూరులో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి, కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా భవానీ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, తనను ప్రోత్సహించిన మంత్రి, కలెక్టర్‌కు, డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ అబీబ్ భాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమిస్తూ రైతులు పంటలు సాగు చేయడంతో పాటు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. రైతులందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. భవానీకి వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, మండల వ్యవసాయ సహాయకులు, ఆగిరిపల్లి మండల ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగిగా అబ్దుల్ సలాంకు పురస్కారం

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోళ్ళ అనూష ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా, ఎంపీడీవో ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అబ్దుల్ సలాం ఏలూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకున్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు అబ్దుల్ సలాంకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ నేతృత్వంలో టిడిపి నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్ రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో, డైరెక్టర్లు, సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాస్మో కల్చరల్ సంస్థ లో రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, సంస్థ కార్యవర్గ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక టౌన్ హాల్ లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, హైకోర్టు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ, సభ్యులు నేతృత్వంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కొలికొండ ప్రసాద్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద, గాంధీ బొమ్మ సెంటర్లోని వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు పాల్గొని పతాకావిష్కరణ చేశారు.యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో గవర్నర్ పెనుమోక రామ్మోహన్ పతాకావిష్కరణ చేశారు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, గ్రామ పంచాయతీ కార్యాలయంలోను, విద్యా సంస్థ ల లోను జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## లింగపాలెంలో80వ స్వతంత్ర దినోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి లింగపాలెం**



........ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలోని 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నజీములాషా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బ్యాంకులలో పీహెచ్సీలలో సొసైటీలలో జాతీయ జెండాను ఎదురవేశారు కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీ పాఠశాల, సచివాలయ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు శాఖమూడి శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ పాపయ్య ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ధ్యాన శిక్షణ

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లిలోని శ్రీ గరికపాటి ధ్యాన మందిరం ఆధ్వర్యంలో చిన్నారులకు ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో చిన్నారులకు నీతి కథలు, నడవడిక, ఆత్మ నియంత్రణతో పాటు ధ్యానంపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల్లో ఏకాగ్రత, మంచి ఆలోచనా విధానం పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు.

## ఉన్నత విద్యతోనే దేశ ప్రగతి

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**




విద్యావంతమైన సమాజంతోనే శాంతి, సమానత్వం, దేశ ప్రగతి, సౌభ్రాతృత్వం సాధ్యమవుతాయని సువెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జాస్తి వెంకట్ అన్నారు. తోటపల్లి హీల్ బాలల ఆశ్రమంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, మహానుభావుల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్య ఫలాలను ప్రతి ఒక్కరూ పొందాలంటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో హీల్ డైరెక్టర్లు ఎం. రంగప్రసాద్, వై.ఏ. చౌదరి, వై. చలపతిరావు, సీఈఓ కూరపాటి అజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎం. కవిత, వైస్ ప్రిన్సిపాల్ ఎం. హరీష్, డా. నిహారిక ఫౌండేషన్ ట్రస్టీ కె. నిరూపమ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం.విద్యార్థులకు నగదు పురస్కారాలు.

**ప్రజాభూమి, ప్రతినిధి. వేలేరుపాడు.**



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేలేరుపాడు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు కీర్తిశేషులు కొల్లూరి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు నగదు పురస్కారాలను అందించారు. శనివారం హై స్కూల్ ఆవరణలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమంలో, సూర్యనారాయణ కుటుంబీకులు అందించిన నగదు పురస్కారాలను, పదో తరగతిలో ప్రథమ స్థానములో ఉత్తీర్ణురాలైన మునిగిల రమ్యకు 5000 రూపాయలు, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణులైన సోడే జస్వంత్ కు మూడు వేల రూపాయలు నగదు పురస్కారాలను పాఠశాల చైర్మన్ బేతి శ్రీను చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆ కుటుంబీకులు భార్య మధుసూదన, కుమారులు సత్యనారాయణ,గౌరీ శంకర్, మోహన్ రావు, శ్రీనివాసరావు, భాస్కర్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు విరివిగా పాల్గొన్నారు.

## రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసిన లాయర్ గంగారావు

**ఆసుపత్రిలో సొంత ఖర్చులతో బాత్రూం నిర్మాణం చేపట్టగలనని హామీ.**

**ప్రజాభూమి ప్రతినిధి వేలేరుపాడు.**



వేలేరుపాడు మండలానికి చెందిన బడి గంటల గంగారావు (లాయర్ )పలు ప్రజా సేవా కార్యక్రమాలు నిరావదికంగా కొనసాగిస్తున్నారు. అందులో ముఖ్యంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తన సోదరుడు కీర్తిశేషులు బడి గంటల రాంబాబు జ్ఞాపకార్థం శనివారం రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది బాత్రూములు వసతులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలపటంతో, లాయర్ గంగారావు తన సొంత ఖర్చులతో బాత్రూం నిర్మాణం చేపట్టగలనని హామీ ఇవ్వడంతో ఆసుపత్రి వర్గాల తో పాటు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రశంసించారు. గంగారావు గతంలో కూడా కస్తూర్బా పాఠశాలలో ఇన్వెర్టర్ను, భూదేవిపేట,చాగరపల్లి రహదారి మధ్య మేళ్ల వాగుపై గల లో లెవెల్ కాజ్వే మరమ్మత్తు పనులను తన సొంత ఖర్చులతో చేసి ఎందరో ప్రయాణికులకు మేలు చేయటం జరిగింది. కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఇన్వర్టర్ సౌకర్యం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆ పాఠశాల సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగా గంగారావు ప్రజా సేవలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించటం ఎంతో హర్షనీయంగా మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్, జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, మాజీ జడ్పిటిసి శాఖమూరి సంజీవులు, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బేతి శ్రీను,టిడిపి మండల కార్యదర్శి కట్టం రాంబాబు, నాయకులు నోపా శ్రీరాములు, కొమ్మన వెంకటేశ్వరరావు, కరుటూరి రాధాకృష్ణ,కుకునూరు రాంబాబు, డాక్టర్ సలీం, సురేష్, పసుపులేటి లక్ష్మయ్య, కోటిపల్లి ముత్యాలు తదితరులంతా ఉన్నారు.

## ఉత్తమ సేవలందించిన శ్రీనివాస రావు ప్రశంస పత్రం

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామానికి చెందిన వంగపండు శ్రీనివాసరావు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ లోని హోమియో లో ఉత్తమ సేవలకు గుర్తింపుగా వంగపండు శ్రీనివాసరావు కి జిల్లా మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి , జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మరియు జిల్లా అధికారులు సమక్షంలో ప్రశంసా పత్రం అందజేశారు. గత 30 సంవత్సరాలు నుంచి హోమియో డిపార్ట్మెంట్ ఇచ్చినందుకుగాను ప్రశంస పత్రం అందుకోవడం పై మండలంలోని పలువురు అభినందించారు. పత్రిక విలేకరులు,రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, వివిధ వ్యాపార సంఘాలు వారు అభినందనలు తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగవేసిన విజయలక్ష్మి

**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**



కామవరపుకోట మండల పరిషత్ నందు 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అశోక్ శ్రీనివాసరావు. తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎలిజ జెండా ఎగరవేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీవల్లి పద్మ జెండా ఆవిష్కరించారు. మండలంలోని 16 పంచాయతీలలో 80 స్వతంత్ర వేడుకలకు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిషత్ పాఠశాలలలో, వివిధ ప్రవేటు పాఠశాలలలో జెండా ఎగరవేసి మిఠాయిలు అందజేశారు. వైఎస్ఆర్సిపి నాయకులు రాయి అంకుల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సాయిని కనకరాజు షాపు వద్ద జెండా ఎగరవేశారు. బిజెపి నాయకులు నండూరి పవన్ ఇంటి వద్ద జెండా ఎగరవేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద జండా ఎగరవేశారు. హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక వల్లి సుబ్రహ్మణ్యేశ్వరి స్వామి ఆలయం వద్ద జెండా ఎగరవేశారు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జీలుగుమిల్లి మండలంలో 80వ స్వతంత్ర వేడుకలు ఘనంగా వీధి వీధిన నిర్వహణ**

**ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**



స్వతంత్ర దినోత్సవం వేడుకలు పోలవరం శాసనసభ్యులు సిరి బాలరాజు క్యాంప్ కార్యాలయంలో ప్రారంభించారు. 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం తాను పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యఫలం గా ఉందని బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలంలో గ్రామ గ్రామాన స్వతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద తాసిల్దారి వెంకటేశ్వరరావు జెండా ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జెండా ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ క్రాంతి కుమార్ ఎగరవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాసిల్దార్ వెంకటేశ్వరరావు జెండా ఎగరవేసి పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని 12 పంచాయతీలలో కార్యదర్శిలు జెండా ఎగరవేసి విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. జీలుగుమిల్లి ప్రధాన రహదారి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి దారా మనోజ్ అద్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరెన్సీ నోట్ల పైన అంబేద్కర్ విగ్రహం ముద్రించాలని నినాదాలు చేశారు. గ్రామ గ్రామాన స్వతంత్ర దినోత్సవ వేడుకలు పులకరించిపోయాయి. ప్రతి ఒక్కరు బ్యాడ్జిలు ధరించి స్వతంత్ర భావంతో ముందుకు సాగుతున్నట్లు పూనికి పుచ్చుకున్నారు

## ప్రజల అప్రమత్తుతో ప్రాణాలు నిలుపుకున్న జనవాసాలు

**స్పందించిన కార్యదర్శి కృష్ణ**

**ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి**





జీలుగుమిల్లి మండలంలోని పి.అంకంపాలెం గ్రామంలో ఓ రైతు నిర్లక్ష్యానికి వాటర్ ట్యాంక్ కలుషితం అవడంతో గ్రామం లో అలజడి రేగింది. పంచాయతీ కార్యదర్శి కృష్ణ సకాలంలో స్పందించడంతో వందలాది మంది ప్రాణాలు నిలబెట్టుకున్నారు.

సమాచారం తెలుసుకున్న వెంటనే గ్రామాన్ని పెను ప్రమాదం నుంచి అభివృద్ధి అధికారి సున్నం.కృష్ణ వెంటనే పరిసర ప్రాంతాలను తనిఖీ చేపట్టారు.హుటాహుటిన ఎవరు ట్యాంక్ నీటిని త్రాగొద్దని గ్రామం మొత్తం ప్రచారం చేయించడం తో పాటు వాటర్ ట్యాంక్ ను రెండు సార్లు శుభ్రం చేయించారు.అయితే ఘటన జరగక ముందే ఇంటి నుంచి వాటర్ బాటిల్స్ తో పాఠశాలకు వెళ్లిన విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది ట్యాంక్ వాటర్ త్రాగరా అని అడగడం తో భయం తో కడుపు నొప్పి వస్తుందనడం తో అప్రమత్తమైన వైద్యశాఖ,మండల అధికార యంత్రాంగం పిల్లలకు వైద్య పరీక్షలు చేయడం తో పాటు వారిని వైద్యుల పర్యవేక్షణ లో ఉంచారు.అనంతరం ట్యాంక్ లో వాటర్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపగా నీటి లో ఎటువంటి హానికర రసాయనాలు కలవలేదని రిపోర్ట్ రావడం తో ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం.ఎవరికి ఎటువంటి హాని జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించడం తో పాటు గ్రామం లో ట్యాంక్ ల ద్వారా నీటిని సరఫరా చేస్తుండటం పై పంచాయతీ అభివృద్ధి అధికారి కృష్ణ పై మండల,జిల్లా అధికార యంత్రాంగం ప్రశంసలు.

**"గ్రామంలో ముందు ట్యాంకర్లపై నిఘా ఏర్పాటు"** అంకంపాలెం గ్రామంలో సుమారు 150 వరకు ట్రాక్టర్లు ఉన్నాయని ప్రతి ట్రాక్టర్ కు కూడా మందుకొట్టే మిషన్ ఏర్పాటు చేసుకొని సేద్యం చేస్తూ ఉంటారని సమాచారం అందుకొని వారందరికీ కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా జీలిగిమిల్లి పోలీసులు రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో ప్రతి ఇంటికి సర్వే నిర్వహించి మోటార్లు కలిగిన వ్యక్తులకు పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినట్లు చెప్పారు.

## ఉత్తమ సేవా పత్రం అందుకున్న ఎస్ఎస్ శ్రీవల్లి పద్మ

**ప్రజాభూమి ప్రతినిధి, కామవరపుకోట**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని తడికలపూడి ఎస్ఐ ఎస్.వల్లీపద్మ అందుకున్నారు.విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందిస్తూ, ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న ఎస్.ఐ వల్లీపద్మ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు రివార్డులు పొందాలని స్థానిక రాజకీయ నాయకులు, విలేకరులు, వ్యాపారస్తులు, వివిధ ఉద్యోగ సంఘాలు కోరుకున్నారు.

## వైద్య సేవల్లో ప్రతిభకు పురస్కారాలు


**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వైద్య, ఆరోగ్య సిబ్బందికి పురస్కారాలు లభించాయి. ఈదర పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకురాలు బేబీ సరోజినీకి ఉత్తమ ఎంపీహెచ్ఎస్(ఎఫ్)గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సగ్గూరు పీహెచ్‌సీకి చెందిన ఆశా కార్యకర్త జ్యోతికి ఉత్తమ ఆశా కార్యకర్తగా పురస్కారం లభించింది. డాక్టర్ ఎస్.కె. టీనాకు ఉత్తమ వైద్యురాలిగా డీఎంహెచ్‌వో చేతుల మీదుగా అవార్డు అందగా, మారుతికి ఉత్తమ ఆరోగ్య సహాయకుడిగా పురస్కారం లభించింది. వైద్య, ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు అందుకోవడం పట్ల హాస్పిటల్ సిబ్బంది, ఆగిరిపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉద్యోగిగా భవానీకి అవార్డు


**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**




ఆగిరిపల్లి మండల వ్యవసాయ అధికారిణి, సహాయ వ్యవసాయ సంచాలకురాలు భవానీకి ఏలూరులో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి, కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా భవానీ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, తనను ప్రోత్సహించిన మంత్రి, కలెక్టర్‌కు, డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ అబీబ్ భాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమిస్తూ రైతులు పంటలు సాగు చేయడంతో పాటు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. రైతులందరూ సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. భవానీకి వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, మండల వ్యవసాయ సహాయకులు, ఆగిరిపల్లి మండల ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.


## స్వాతంత్ర్య వేడుకల్లో దేశభక్తి చాటిన ఆర్యవైశ్య సంఘం

**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:**



ఆగిరిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షుడు యండూరు నరసింహ అధ్యక్షతన శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్ద కొఠాయి సెంటర్‌లోని మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆగిరిపల్లి ఎస్సై నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధికి యువత బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని, దేశభక్తి భావాలను భావితరాల్లో పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వై చంద్రశేఖర రావు కే ముక్తేశ్వరరావు పేరూరి రాజేష్ వై ప్రణీత్ మడుపల్లి గోపాల్ , జె చంద్రమౌళీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి,కోనసీమ
ఆదివారం, ఆగష్టు 16, 2026


# ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా విచ్చేసి సందేశం ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్







**ఆకట్టుకున్న డాగ్ షో.. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు... ప్రభుత్వ సంక్షేమ పథకాల శకటాల ప్రదర్శన.. జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహుకరణ విశిష్ట సేవలకు దక్కిన గుర్తింపు. 242 మందికి ప్రశంస పత్రాలను అందజేసిన కలెక్టర్,ఎస్పీ**

ప్రజాభూమి బ్యూరో - కాకినాడ : 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు కాకినాడ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా జరగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లా ప్రజల ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్,ఎస్పీ బిందు మాధవ్, జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ట్రైనీ కలెక్టర్ ప్రియా తదితరులు స్వాగతం పలికారు.వేదికకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ గావించినానంతరం జిల్లా ప్రగతిపై ప్రజలకు సందేశం ఇచ్చారు.అనంతరం పోలీసు జాగిలాలచే ప్రదర్శన, అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల సంబంధించిన శకటాల ప్రదర్శన.. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) లతో పాటు...లోక్ సభ,రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం,కర్రి పద్మ శ్రీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం నాగ వెంకట సత్య....జగ్గం పేట మరియు టిటిడి పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ,పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప, కాకినాడ పట్టణ మరియు గ్రామీణ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు,పంతం నానాజీ, ప్రత్తిపాడు శాసన సభ్యు లు సత్య ప్రభ లతో పాటు..... రాష్ట్ర పౌర సరఫ రాల సంస్థ చైర్మన్ తోట సుధీర్,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామ స్వామి, డిఆర్ఓ డాక్టర్ పి తిప్పే నాయక్ కాకినాడ ఆర్డీఓ మల్లిబాబు వివిధశాఖల జిల్లా అధికారులు,ప్రజా ప్రతి నిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శకటాల ప్రదర్శనలో ప్రధమ, ద్వి తీయ, తృతీయ బహుమతులు వారికి, సాంస్కృ తికకార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు మెమెంటోలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్ ల చేతుల మీదుగాఅందజేశారు.తదుపరి జిల్లాలో ఉత్తమ సేవలను అందించిన 242 మంది అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్, ఎస్పీ అందజేశారు.చివరిగా వందేమాతర గేయం, జాతీయ గీతాలాపనతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగిసాయి.

# స్వాతంత్ర్య స్వేచ్ఛా స్ఫూర్తి తో.. స్వర్ణాంధ్ర దిశ గా అడుగులు వేద్దాం..

**కాకినాడ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్..**
**-కలెక్టరేట్ లో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..**
**- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్..**

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ,కులమతాలకు అతీతంగా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు.శనివారం కాకినాడ కలెక్టరేట్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ తదితరులతో కలిసి 100 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలోని జాతీపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ ప్రియ, డీఆర్ఓ డా.డి.తిప్పేనాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరేంధి ర ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్క రించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీక రించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆయన చాక్లెట్లు పంచిపెట్టి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ.. ఎంతో మంది మహనీయుల ఆత్మబలిదానం, స్వాతంత్ర్య సమరయోధుల అచంచల దేశభక్తి ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామన్నారు. ఆ త్యాగధనుల ఆశయాలను గౌరవిం చడం మన బాధ్యతని ఆయన తెలిపారు. మనకు లభించిన ఈ స్వాతంత్ర్య ఫలాలను సద్వినియోగం చేసుకుంటూ, జాతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.స్వాతంత్ర్యం అంటే కేవలం పరాయి పాలన నుండి విముక్తి మాత్రమే కాదు, అది మన రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి లభించిన సామాజిక, ఆర్థిక అని పేర్కొన్నారు. మహనీయులు రూపొందించిన రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను, బాధ్య త లను గుర్తుంచుకుంటూ, సమానత్వం, సౌభ్రాతృ త్వంతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా, దేశం కోసం పోరాడినసమరయోధులను స్మరించు కుంటూ, వారి ఆశయాలను మన ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో పాటించాలన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం అనే రెండు ప్రధాన లక్ష్యాలతో, అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై నిలిచి మన రాష్ట్రాన్ని జిల్లాను 'స్వర్ణాంధ్ర'గా తీర్చిదిద్దామని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 15% వృద్ధి రేటును అందుకోవడంలో ముఖ్య మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్క పౌరుడు తన వంతు సహకారాన్ని అందించాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమం డబుల్ ఇంజన్ సర్కార్ గా సాగుతూ, రాబోయే రోజుల్లో మన జిల్లాను, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్రగా మిగా నిలిపేం దుకు సంకల్పం తీసుకుం దామని ఈ సందర్భంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కాకినాడ జిల్లా వాసులందరికీ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఉత్తమ సేవా పురస్కారంతో వాడపల్లి డిప్యూటీ కమిషనర్‌కు ఘన సత్కారం

**దేవస్థానాల అభివృద్ధిలో విశేష సేవలు, భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. దేవస్థానాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పరిపాలనా వ్యవహారాల్లో సమర్థవంతమైన సేవలను గుర్తించినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది. రాష్ట్రం లోని వివిధ ప్రముఖ దేవస్థానాల్లో పనిచేసిన అనుభవం కలిగిన నల్లం సూర్య చక్రధరరావు వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారు. భక్తుల అవసరాలను



ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడంపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, ఆలయ ఆదాయ వనరులను పెంచే దిశగా కూడా ఆయన చొరవ తీసుకుంటున్నట్లు దేవస్థాన వర్గాలు పేర్కొంటున్నాయి. పరిపాలనలో క్రమశిక్షణ, పారదర్శకతతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసలు అందు కుంటోంది. అన్నవరం దేవస్థానంలోనూ ప్రత్యేక గుర్తింపు ఇటీవల అన్నవరం శ్రీ సత్యదేవుని దేవస్థానంలో ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయం లోనూ నల్లం సూర్య చక్రధర రావు తన సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అక్కడ ఆయన అందించిన సేవలను గుర్తించి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకోవడం ఆయన సేవా ప్రస్థానానికి మరో విశిష్ట గుర్తింపుగా నిలిచింది. దేవస్థానాల పరిపాలనలో సుదీర్ఘ అనుభవంతో పాటు భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న నల్లం సూర్య చక్రధరరావుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం లభించడం పట్ల వాడపల్లి దేవస్థాన సిబ్బంది, అధికారులు, నియో జకవర్గ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని దేవస్థానాల అభివృద్ధికి, భక్తుల కు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. నల్లం సూర్య చక్రధరరావుకు లభించిన ఈ పురస్కారం దేవస్థానాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలకు దక్కిన సముచిత గుర్తింపుగా పలువురు అభివర్ణించారు.

## పల్లెల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు.

ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు
80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కాజులూరు మండల పరిధిలో గల గ్రామాల్లో ప్రభుత్వ , ప్రభుత్వేతర కార్యాలయల ఆవరణలో ఆయాచోట్ల ఘనంగా ఎగరవేయడంతో (జాతీయ పతాకాలు ) మువ్వన్నెల జెండాల రెపరెపలాడాయి . ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు . అలాగే ఈ సం దర్భంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో జాతీయ పతాకాన్ని గౌరవ వందనంతో కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ఎగురవేశారు దేశభక్తి, ఐక్యత, సోదరభావం ప్రజాసేవా స్ఫూర్తిని చాటుకుంటూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగా లను స్మరించుకున్నారు. మండల పరిధిలో గల పాఠశాలల్లో ఆయాచోట్ల పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు జెండా ఆవిష్కరణ చేశారు. అదేవి ధంగా మండల పరిషత్ కార్యాలయం, గొల్ల పాలెం పోలీస్ స్టేషన్ వద్ద, స్వతంత్ర దినో త్సవం పురస్కరించుకుని ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చోట్ల విద్యార్థులకు, హాజరైన వారి కి మిఠాయిలు,స్వీట్లు, ఫ్రూట్స్, పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్ఐ ఏగేశ్వర రావు, విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది,కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న,కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహా నాయుడు, సొసైటీ సి ఈ ఓ రామ న్న, మరెళ్ళ నాగేశ్వరరావు, దూడల రామ గం గారావు,బొండా సూర్యానారాయణ, మానె శ్రీను,మానె నాగేశ్వరరావు ,మామిడి జిలానీ, బొండా వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.





## రావులపాలెంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి పాల్గొన్న టీడీపీ యువ నాయకులు బండారు సంజీవ్**

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట
రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి టీడీపీ యువ నాయకులు బండారు సంజీవ్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, బండారు సంజీవ్ ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నాయకత్వంలో కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు యువతరం అంకితభావంతో పనిచేయాలని బండారు సంజీవ్ అన్నారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా యువత మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, జాతీయ నినాదాలతో క్యాంప్ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. వేడుకల సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ పాల్గొన్న వారంతా ఉత్సాహంగా జాతీయ జెండాకు వందనం సమర్పించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి




ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట్నిస్ అన్నారు. మండలంలోని తాళ్లపూడి గ్రామంలో ఉన్న మాంటిసోరీ హైస్కూల్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కోట్నిస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ వయసు నుంచే మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని తెలిపారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమా జానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల కరెస్పాండెంట్ వి.వి.అనీష్ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు.



## విఆర్ పురంలో అంబరాన్ని అంటిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం



మండలంలోని గ్రామ గ్రామాన, వాడ వాడల, ప్రభుత్వ కార్యాలయాల్లోను, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలోనూ, 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సరస్వతి, స్తానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సాదిక్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపి కారం లక్ష్మి, అటవీ శాఖ కార్యాలయం వద్ద డిఆర్వో ధర్మయ్య, వెలుగు కార్యాలయం వద్ద మండల సమాఖ్య అధ్యక్షురారు రమాదేవి, ఏ ఎస్ డి ఎస్ సంస్థ వద్ద సెక్రెటరీ బురఖా మారయ్య, రేఖపల్లి సచివాలయం వద్ద ఎంపీడీవో ఇమ్మానియేల్, జాతీయ జెండాలను ఎగురవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయా కార్యాలయాలు పాఠశాలలు వద్ద విద్యార్థులకు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న మన దేశం బ్రిటిష్ వారి పాలన నుండి విముక్తి పొందిందనీ, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి ఎంతో మంది మహానీయుల ప్రాణత్యాగాల ఫలితంగా మనకు ఈ స్వేచ్ఛ లభించిందనీ, వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని, దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉందని, బాధ్యత గల పౌరులుగా దేశ అభివృద్ధికి పాటుపడాలనీ, ఐక్యతతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, ఎంపీటీసీ పూణెం ప్రదీప్ కుమార్, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, పాయం రామారావు, గొంది చంద్రయ్య, పులి సంతోష్ కుమార్, చిక్కాల బాలు, రెడ్డిమళ్ల శ్రీను, మోడెమ్ నరేష్ కుమార్, చీమల కాంతారావు, తదితర ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్పీవోగా గుర్తింపు రైతులకు ఎంతో ప్రయోజనకరం



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం
మండలంలోని రేఖపల్లి సహకార సంఘానికి ఎఫ్పీవోగా గుర్తింపు లభించడం మండల రైతులకు ఎంతో ప్రయోజనకరమని, సహకార సంఘం అధ్యక్షుడు గొంది చంద్రయ్య, సీఈఓ కోట్ల శ్రీనివాస్ శనివారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎఫ్పీవో ద్వారా రైతులకు రుణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ పెట్టుబడుల భారం తగ్గే అవకాశం ఉందన్నారు. నాబార్డు తదితర సంస్థల నుంచి అందే నిధులను వినియోగించుకుని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు. రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు, రైతులకు అవసరమైన సేవలను సహకార సంఘం ద్వారా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎఫ్పీవో ద్వారా లభించే అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు గొంది చంద్రయ్య, సీఈఓ కోట్ల శ్రీనివాస్ కోరారు. వీఆర్పురం మండల రైతుల ఆర్థికాభివృద్ధికి ఈ ఎఫ్పీవో మరింత దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.




# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 16 ఆగష్టు 2026


## భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో కొనసాగుతున్నాను. మన పెద్దలు ఎంతో మంది ప్రాణత్యాగాలతో సాధించిన స్వాతంత్ర్యాన్ని స్మరించుకుంటూ ఈ 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యాలతో దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఈ మహత్తర సంకల్పానికి మనమందరం ఐకమత్యంతో తోడ్పాటునందించాలన్నారు. ప్రత్యేకంగా కరువుతో నిత్యం ఇబ్బందులు పడుతున్న అనంతపురం జిల్లాను కరువు రహిత జిల్లాగా తీర్చిదిద్దడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి సాధించి అగ్రగామిగా నిలపడం కోసం నా వంతు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, సమైక్యతతో స్ఫూర్తిదాయకమైన భారతదేశాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరం కలిసి ముందుకు సాగుదాం. మీరు నాకు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానన్నారు. మరొక్కసారి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు అని అన్నారు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అంగరంగ వైభవంగా ప్రారంభమైన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం అనంతపురం నగరంలోని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండులో అత్యంత కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా 80,వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో పయ్యావుల కేశవ్ ముఖ్య అతిధిగా హాజరై ఉదయం 9.02 గం.లకు జాతీయ పతాకావిష్కరణ గావించి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ ఎం. జగదీష్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డిఆర్ఓ మలోల, ఆర్డీఓ ప్రేమంత్ కుమార్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు, పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా రాష్ట్ర ఆర్థిక, మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టరు ఓ. ఆనంద్, ఎస్పీ ఎం జగదీష్, లతో కలిసి పెరేడ్ మైదానాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రజలకు సందేశమిచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి శింగనమల

మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం వ్యవసాయ కార్యాలయంలోనూ సచివాలయంలోనూ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల,త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించాలని అధికారులు సూచించారు.అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, టిడిపి నాయకులు సచివాలయం ఉద్యోగులు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**– జాతీయ పతాకావిష్కరణ చేసిన డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం నగరంలోని ఆదిమూర్తినగర్ లో ఉన్న ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం కార్యాలయం అధికారులు, సిబ్బందితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ప్రభాకర్, పిఆర్ఓ వి సూర్యనారాయణ రెడ్డి, ఏపిఆర్ఓ ఫక్రుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, కార్యాలయం సిబ్బంది చాంద్ భాష, సుహాసిని, కోటి, తాజుద్దీన్, భాస్కర్, కాసీం, నజీర్, రాజారావు, అమ్మన్ని, శైలజ, గంగ పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి శింగనమల

మండలం గుమ్మేపల్లి గ్రామంలో కార్యాలయము మరియు ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అక్బర్, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి, జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి లీలావతి పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవి నాయక్ దేగల శ్రీనివాసులు కురుబ ఓబుల పతి గండే కృష్ణమూర్తి కొయ్యగూరు పెద్దన్న రమేష్ శివయ్య ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున కిరణ్ ఎర్రి స్వామి ఓబుళపతి పెద్ద ఓబులేసు వడ్డే శివ జనార్ధన్ గోవర్ధన్ రెడ్డి సూర్యనారాయణ పెద్ద పుల్లయ్య బాలబ్రహ్మం ఆచారి దేగల ఓబుల్ పతి వడ్డే సురేష్ శ్రీనివాస్ ఆచారి పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. మండల కేంద్రంలో ఉన్న స్థానిక తహసిల్దార్ ఆఫీస్ నందు మరియు ఎంపీడీవో కార్యాలయం నందు మరియు పుట్లూరు పోలీస్ స్టేషన్ నందు ప్రభుత్వ పాఠశాల మరియు ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల యందు, స్థానిక గ్రంథాలయశీనందు, ప్రభుత్వ ఆసుపత్రి, మరియు ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. వీటితోపాటు పుట్లూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ అనంతరం సిపిఐ ప్రతిజ్ఞ మండల సిపిఐ కార్యదర్శి డి, పెద్దయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక, సామ్యవాద విలువలు పరిరక్షించుకోవడానికి. దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాలను సాధించడానికి. భావ ప్రకటన స్వేచ్ఛను, మతపరమైన విశ్వాసం, ఆరాధనలలో స్వేచ్ఛను కాపాడుకోవడానికి. దేశ స్వాతంత్రాన్ని, సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని సంరక్షించుకోవడానికి మేమంతా పునరంకితమవుతాం, మార్పు కావాలి – మార్పు రావాలి" అనే నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను; అనాలోచిత, తిరోగమన ఆర్థిక విధానాలను, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, మతోన్మాద చర్యలను,ప్రైవేటీకరణ యత్నాలను తిప్పికొట్టేందుకు ప్రజల మాన, ప్రాణ, హక్కుల రక్షణ కోసం, శాంతి,సమానత్వం కోసం పరమత సహనాన్ని గౌరవిస్తూ మేము సైతం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సారథ్యంలో కమ్యూనిస్టులుగా ప్రజా ఉద్యమాల బాటలో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. భారత రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామిక, సామ్యవాద విలువలు పరిరక్షించుకోవడానికి. దేశ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాలను సాధించడానికి. భావ ప్రకటన స్వేచ్ఛను, మతపరమైన విశ్వాసం,ఆరాధనలలో స్వేచ్ఛను కాపాడుకోవడానికి... దేశ స్వాతంత్రాన్ని, సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని సంరక్షించుకోవడానికి మేమంతా పునరంకితమవుతాం, త్రివన్న పతాకాన్ని ఎగరవేసిన అనంతరం స్వీట్లు పంచడం జరిగినది, ఈ కార్యక్రమంలోరాఘవేంద్ర, దావీదు, దేవరాజు, ,బలరాముడు, డ్రైవర్ ఓబులేసు, రాజు, పుట్లూరు నారాయణ, అరకట వేముల నారాయణ, తక్కలపల్లి నారాయణ, కుళ్లాయప్ప, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని నంది సర్కిల్ లో జరిగిన వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. దీనికన్నా ముందు శాంతికి చిహ్నమైన కపోతాలను ఎగరవేశారు, అదేవిధంగా బాలాజీ సర్కిల్ నుంచి నంది సర్కిల్ వరకు ఎన్.సి.సి విద్యార్థులు, మెప్మా ఆర్ పి లు, మున్సిపల్ సిబ్బంది 1000 అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వసుంధర తో పాటు బాలకృష్ణ పిఏ వీరయ్యలు బాలకృష్ణ సందేశాన్ని ప్రజలకు వివరించారు. షూటింగ్ సమయంలో ప్రమాదవశాత్తు గాయపడటంతోనే బాలకృష్ణ రాలేకపోయారని, ఆయన ఎక్కడ ఉన్నా హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో వచ్చిన వివిధ పాఠశాల విద్యార్థులను వసుంధర అభినందించారు. అదేవిధంగా రైల్వే రోడ్డు విస్తరణలో భాగంగా భవనాలు కోల్పోయిన పలువురికి టిడిఆర్ బాండ్లను వసుంధర చేతుల మీదుగా అందించారు. సర్కిల్ అభివృద్ధి కోసం సహాయం అందించిన పలువురికి సన్మానించారు. పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న ఎంఈ గంగాధర్, టిపిఓ అబ్దుల్ సత్తార్, ఏఈలు జనార్ధన్, రాజేంద్ర, మదన్ మోహన్ రెడ్డి, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్ తో పాటు పలువురికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఏఎస్పీ మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు రమేష్ కుమార్, రావెళ్ళ లక్ష్మి, అనిల్ కుమార్, టిడిపి పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏ బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, దీనికి తోడు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం పట్టణంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. పాంచజన్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సువర్ణ భారతి విద్యాసంస్థల్లో అధ్యక్షులు నీలకంఠారెడ్డి, ఎస్ డి జి ఎస్ కళాశాలలో ప్రముఖ వైద్యులు చంద్ర కిరణ్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్, అల్ అమిన్ పాఠశాల ఆవరణంలో హెచ్ఎం న్యామతున్నీసా, వేణు విద్యా విహార్ లో కరస్పాండెంట్ వేణుగోపాల్, డి.ఎస్.పి కార్యాలయ ఆవరణంలో ఏఎస్పీ మహేష్, అయా పోలీస్ స్టేషన్లలో సిఐలు, బాలయేసు కళాశాలలో ప్రిన్సిపాల్ సౌరిరెడ్డి, బాలాజీ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరభద్రప్ప, ఆర్టీవో కార్యాలయంలో కరుణ సాగర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేష్ జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా పట్టణ వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థలు, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు మక్కా మసీదు మీద ముతవల్లి డాక్టర్ భాషా, పలు మద్రాసాలలో జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## పేదల కష్టాల్లో అండగా ఉంటాం

**-రూ.38 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ -డీబీ కాలనీలో నూతన పార్కు ప్రారంభించిన వసుంధర దేవి**





ప్రజాభూమి, హిందూపురం టౌన్

పేదలు, ఆపన్నుల కష్టాల్లో అండగా నిలవడమే తమ లక్ష్యమని వసుంధర పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం పట్టణంలోని బాలకృష్ణ నివాసం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ.38 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వసుంధర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న సమయంలో కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా మెరుగైన వైద్యం పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ప్రభుత్వ సహాయం కొంతమేర ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులకు అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలోని డీబీ కాలనీలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పార్కును వసుంధర ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్కు ఆవరణను పరిశీలించి అక్కడ కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు పార్కుల అభివృద్ధి అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు కొంత సమయం ప్రశాంతంగా గడిపేందుకు ఇలాంటి పార్కులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజలు పార్కును పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు అందులో ఏర్పాటు చేసిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వసుంధర పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ప్రజల భాగస్వామ్యం కూడా ముఖ్యమన్నారు. పార్కు ప్రారంభంతో డీబీ కాలనీ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, బాలకృష్ణ పీఏలు వీరయ్య, డాక్టర్ సురేంద్ర, బాలాజీ, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు రమేష్ కుమార్, అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంఈ గంగాధర్, ఇతర ఏఈలు, టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు ఘన సత్కారం

**-ఉత్తమ కమిషనర్‌గా మల్లికార్జున**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హిందూపురం మెప్మా విభాగంలో డీఎంసీగా విధులు నిర్వహిస్తున్న గంగులయ్య, సీఓ నాగేంద్రలకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. శనివారం పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందుకున్నారు. మున్సిపల్ పరిపాలనలో సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన పౌర సేవలను అందించడంలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను ఉత్తమ కమిషనర్‌గా ఎంపిక చేశారు. అదే విధంగా మెప్మా విభాగం ద్వారా పట్టణ పేదల సంక్షేమం, మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి కార్యక్రమాల ప్రోత్సాహం, ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరువ చేయడంలో అందించిన సేవలకు గంగులయ్యను ఉత్తమ డీఎంసీగా ఎంపిక చేశారు. మెప్మా కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న సీఓ నాగేంద్రను ఉత్తమ సీఓగా ఎంపిక చేసి పురస్కారంతో సత్కరించారు.

## పుట్లూరు మండలంలో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సూరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన మహనీయులను స్మరించుకున్నారు. దేశ ప్రజల హక్కులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దయ్య, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీవాణికి ప్రశంసా పత్రం



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీవాణికి ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అనంతపురంలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లోమంత్రి పయ్యావుల కేశవ్ చేతులు మీదుగా డాక్టర్ శ్రీవాణి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు తన సేవలు గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ శ్రీవాణి తెలిపారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించి న్యాయమూర్తులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని న్యాయస్థాన సముదాయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి వి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో న్యాయమూర్తులు హేమలత, నిఖిల్ రెడ్డి, లలితా లక్ష్మీ హారిక కోట, రమణయ్య, రమాదేవిలు జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే న్యాయస్థాన సముదాయంలో మొక్కలు నాటారు. వందేమాతరం, జాతీయ గీతం ఆలాపన తర్వాత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగాబార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు న్యాయమూర్తులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్, కృష్ణమూర్తి, ఏపీపీలు, ఏజీపీ, న్యాయవాదులు, ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందుల కాంగ్రెస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా వందనంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి సూచనల మేరకు శనివారం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నగర అధ్యక్షులు బోనాల ఖాదర్ వల్లి, మండల అధ్యక్షులు శివకల్యాణ్ రెడ్డి, బీసీ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి జాతీయ జెండా వందనం చేశారు. అనంతరం జనగణమన ఆలపించి దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యత, సమానత్వం, లౌకికవాద విలువలను కాపాడుకోవడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తికి నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం పనిచేస్తుంది అని పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుదాం

### పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, మారెడ్డి భరత్ రెడ్డి, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జనగణమన ఆలపిస్తూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ స్వాతంత్ర్యం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు.. బాధ్యత కూడా. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, సమాజ ప్రగతి కోసం ఐక్యంగా పనిచేస్తూ, భవిష్యత్ తరాలకు మరింత బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని అందించేందుకు మన వంతు కృషి చేయాలి అని పేర్కొన్నారు.దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయో ధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రతి కుటుంబానికి చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సమక్షంలో జరిగిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం దేశభక్తి, ఐక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుతూ ఎంతో ఉత్సాహంగా సాగింది. దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు.

# దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### - ఐకమత్యంతో దేశ ప్రగతికి పాటుపడాలని సూచన

### - కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

క్రమశిక్షణతో సమిష్టిగా కృషి చేసి దేశ పురోభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పాఠశాల ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. ఐకమత్యంతో దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. విద్యార్థులు దేశభక్తి కలిగి బాగా చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కవి ఆధ్యాత్మిక కేంద్రం చిన్నారులు వివిధ అంశాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి అలరించారు. పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు, దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కవి ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకుడు కేవీ ప్రసాద్‌రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వృషభాచలేశ్వర స్వామి సన్నిధిలో అన్నప్రసాద వితరణ

### - శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు- కార్యనిర్వహణాధికారి కె. సుభాష్



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణ సమీపంలోని పాపాగ్ని నది తీరాన ఎద్దుల కొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామివారి ఆలయంలో శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. కడప జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారని కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తుల కోసం దేవస్థానం పాలకమండలి సభ్యుడు నాగిశెట్టి సునీల్‌కుమార్, ఆయన ధర్మపత్ని సుహాసిని అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం దంపతులను సత్కరించారు. దేవస్థానంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి సుభాష్ తెలిపారు. ఆసక్తి గల దాతలు అన్నప్రసాద వితరణకు దేవస్థానం కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. దాతలకు వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ సంప్రదాయం ప్రకారం సత్కరిస్తామని కార్యనిర్వహణాధికారి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ కరుణించి కాపాడవయ్యా

### శ్రావణ శనివారం అంజన్నకు విశేష పూజలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పార్లపల్లి రోడ్డులోని కోతి సమాధి అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం తొలి శనివారాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధ లింగస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూర పూజ, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాసన్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణ శనివారాల్లో పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని, ప్రతి శని, మంగళవారాల్లో ప్రత్యేక అలంకరణలో స్వామి దర్శనం ఉంటుందని తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - ఎంఈఓ వెంకట రామిరెడ్డిని సన్మానించిన పాఠశాల యాజమాన్యం- కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి





ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకట రామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యతోపాటు దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి, డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి లు కలిసి ఎంఈఓ వెంకట రామిరెడ్డిని శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ప్రత్యేక అతిథులుగా ఓం శాంతికి చెందిన త్రివేణి సిస్టర్, సౌమ్య సిస్టర్ పాల్గొని ఆధ్యాత్మిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, సమాజ సేవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, నాటికలు, ప్రసంగాలు, ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భగత్‌సింగ్, మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణానికి విరాళం



ప్రజాభూమి, పులివెందుల

80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పులివెందుల పట్టణానికి చెందిన పలువురు దాతలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి విరాళాలు అందజేశారు. విశ్రాంత తహసీల్దార్ ప్రభాకర్ రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు నాగేంద్రమ్మలు రూ.5,000 చొప్పున మొత్తం రూ.15,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, సమాజ సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం నిర్మిస్తున్న నూతన భవనానికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో ప్రోత్సాహకరమని తెలిపారు. విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచే ఈ భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. విరాళాలు అందజేసిన దాతలకు సేవాసమితి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీనియర్ అసిస్టెంట్ కృష్ణా రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు నాగేంద్ర, రాజారెడ్డి,విజయ్ వర్ధన్ రెడ్డి సేవాసమితి సభ్యులు శ్రీ రాజా డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ రాజా, రాజు మరియు పలువురు సామాజిక సేవకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం



ప్రజాభూమి, సిద్ధవటం: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు అన్నారు. సిద్ధవటం మండలం మాధవరం-1, వెంకటేశ్వరపురం గ్రామంలోని బూత్ నంబర్ 31లో రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా టీడీపీ కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. నేతన్నలకు ఏటా రూ.25 వేల ఆర్థిక సాయం, శ్రీశక్తి, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాల కేటాయింపులో జరిగిన అవకతవకలను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాజానాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగమునిరెడ్డి, అసెంబ్లీ రైతు విభాగం కన్వీనర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ బండి ఓబులేసు, జింక శివ, టీడీపీ పార్లమెంట్ కోఆర్డినేటర్ పెగడ హరిప్రసాద్, ఖాదర్, భాష, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మాధవరం-1 బస్టాండులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - సాంస్కృతిక వేషధారణలో విద్యార్థుల ర్యాలీ- అమరవీరులకు ఘన నివాళి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 బస్టాండులో ప్రజలు, విద్యార్థులు కలిసి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్వతీపురం గ్రామంలోని ఎస్.పి.బి.వి.డి. సభా హైస్కూల్ విద్యార్థులు తొలుత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం వివిధ భారతీయ సాంస్కృతిక వేషధారణలో, త్రివర్ణ పతాకాలు చేతబట్టి, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ ర్యాలీగా మాధవరం-1 బస్టాండుకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన జెండా వందనం కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మేరువ జయరామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'అమరవీరులకు జోహార్లు' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు, వారి త్యాగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పెగడ హరి, పాలూరు మల్లికార్జున, యల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రతిభకు సీఐ వెంకటేశ్వర్లుకు మెరిట్ సర్టిఫికెట్



ప్రజాభూమి, ఒంటిమిట్ట: విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ, అంకితభావం, క్రమశిక్షణతో పాటు సమర్థవంతమైన సేవలు అందించినందుకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లుకు మెరిట్ సర్టిఫికెట్ లభించింది. కడప జిల్లాలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, సమర్థవంతమైన పర్యవేక్షణలో చూపిన చొరవకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ పోలీసు అధికారులు, సిబ్బంది సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ గౌరవం మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేయడానికి స్ఫూర్తినిస్తుందని ఆయన తెలిపారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఆవరణలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్, సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు తమ సిబ్బందితో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని పాడి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని శాంతిభద్రతాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ సర్పంచ్ యనమల సుధాకర్, పంచాయతీ కార్యదర్శి యశ్వంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం లభించి 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా ప్రతి ఒక్కరూ దేశభక్తి భావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రజలంతా కృషి చేయాలని, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయాన్ని జాతీయ జెండాలు, అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, క్లర్క్ సుదర్శన్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం హాజరైన వారికి స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - టిడిపి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ



ప్రజాభూమి, వేంపల్లె

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను టిడిపి శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల సేవలు, ప్రాణత్యాగాలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకుని దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్, నాయకులు శివకృష్ణారెడ్డి, మడక శ్రీను, పీరా సాహెబ్, ఫయాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### - ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దేశభక్తి గీతాలు, ప్రసంగ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సజీయబేగం, అధ్యాపకులునాగేంద్ర, హరిత, రాజారెడ్డి, కుమార్‌రాజా, మసూద్, పీడీ తేజేంద్ర, వినోద్, శ్రీను, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కనుమల్లోపల్లి వద్ద రోడ్డు ప్రమాదం.. ముగ్గురికి గాయాలు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై సిద్ధవటం మండలం కనుమల్లోపల్లి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. కడప నగరంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఆరుగురు ఆటోలో రాజంపేటకు వెళ్తుండగా, కనుమల్లోపల్లి వద్ద ఆటో అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న ముళ్లపొదల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో జుబేద్, కరీముల్లా సహా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. స్థానికులు 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు.

# జిల్లా యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి

### - యోగ క్రీడకు మరింత ప్రోత్సాహం



ప్రజాభూమి, వేంపల్లె

వైఎస్సార్ కడప జిల్లా యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీ నందీశ్వరాలయ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ మారం శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ శెట్టి, రాయలసీమ యోగ స్పోర్ట్స్ ఇన్‌చార్జి మనోహర్ రెడ్డి, జిల్లా యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి తేజ, జాయింట్ సెక్రటరీ షఫీ, ట్రెజరర్ మహేష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రాజు, శ్రీరాములు రెడ్డిలు శ్రీకాంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో యోగ క్రీడకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో యోగ క్రీడను విస్తృతంగా ప్రోత్సహించి, ప్రతిభావంతులైన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని వారు ఆకాంక్షించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 16 ఆగష్టు 2026

# దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## మన తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ -- సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని దేశభక్తి, జాతీయ స్ఫూర్తి మరియు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ జనార్ధన్, ఐఎంఏ సెక్రటరీ, కోశాధికారి డాక్టర్ రెడ్డప్ప, అలాగే ప్రకృతి వ్యవసాయ నిపుణులు దామోదర్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ భారత మాతకు వందనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది కేవలం బ్రిటీష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం, సామాజిక న్యాయం అందించాలనే మహోన్నత లక్ష్యంతో సాధించుకున్నదని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, యువత దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం కీలకమైన నాలుగో స్తంభంగా ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా నిలవడంలో, సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు.



నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడంతో పాటు సామాజిక బాధ్యతతో జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఫౌండర్ తపసి మురళి రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొడ్డిండ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పొన్నా రవికుమార్, వెంకట్రావు, సభ్యులు మురళి, లీగల్ అడ్వైజర్ చంద్రశేఖర్, అడ్వైజర్ శ్రీకాంత్, సుకుమార్ రాజు ఆఫీస్ మేనేజర్ అనిల్ కుమార్, అభిసారిక, ప్రవీణ్, వెూహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రాభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ముఖ్య అతిథులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పరస్పరం 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. దేశభక్తి, ఐక్యత, సోదరభావం మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతూ నిర్వహించిన ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా గూడూరు జనసేనపార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

దేశ ఐక్యత,శాంతి, సౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలని జనసేనపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావ్ అన్నారు. గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య దేశం మన దేశమని, దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి భంగం కలగకుండా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఒకే తాటిపై ఉండటం మన భాధ్యతన్నారు. కూటమి ప్రభుత్వంలో దేశం, రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు మోహన్ మాట్లాడుతూ మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమేనన్నారు. దేశ ప్రజలందరూ దేశ సమైక్యత సమగ్రతను కాపాడుకుంటూ భారతదేశం 2047 కు ప్రపంచములో నెంబర్ వన్ స్థానంలో ఉండాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయ్,వంశీ కృష్ణ, సుభాన్, నవీన్,వినోద్ ,సాయి, సుమన్ , శ్రీను, చెంచు కృష్ణ జనసైనికులు, వీర మహిళ అయేషా కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ జయ గోపాల్‌కు అవార్డు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ జయ గోపాల్‌కు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భం గా ఉత్తమ వైద్యుడిగా అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, తోటి వైద్యులు, సిబ్బంది, పట్టణ ప్రజలు డాక్టర్ జయ గోపాల్‌ను అభినందించారు. నిరుపేదలకు ఆయన అందిస్తున్న వైద్య సేవలను వారు కొనియాడారు. వైద్య వృత్తిని సేవా దృక్పథంతో కొనసాగిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ జయ గోపాల్‌కు ఈ అవార్డు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మరింతగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# తంగెళ్లపాలెం సింగిల్ విండో బ్యాంకులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో బ్యాంకు) నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎంతో మంది త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా సింగిల్ విండో వ్యవస్థ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ చిరంజీవి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, చందు, అధికారి శ్రీనివాసులు, బ్యాంకు సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తొట్టంబేడు హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దేశభక్తిని చాటేలా చేతిలో జాతీయ జెండా పట్టుకుని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

# ఆర్ సి పురం లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండల ఎంపీడీఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండల ఎంపీపీ ఏవీ బ్రహ్మానందం రెడ్డి జడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య విలువలు, దేశభక్తి, జాతీయ సమైక్యతను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న శాప్ చైర్మన్ రవినాయుడు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి కొత్తవీధిలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ చైర్మన్ రవినాయుడు శనివారం దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ చైర్మన్ వినోద్ రాయల్ రవినాయుడికి సాదర స్వాగతం పలికి, కండువా, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎటువంటి సహాయం అవసరమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం చైర్మన్ మహేష్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, ఆలయ బోర్డు సభ్యులు ప్రకాష్, సుబ్బు యాదవ్, రంజిత్, గిరీష్, కృష్ణ యాదవ్, శేషాద్రి, గౌస్ భాష, అబ్దుల్లా తదితరులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చారిటబుల్ ట్రస్ట్ కు ఉత్తమ సేవా పురస్కారం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వారు నిరంతరం పేద ప్రజలకు మరియు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కు అందిస్తున్న సేవలను అభినందిస్తూ నెల్లూరులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, మంత్రివర్యులు పొంగూరు నారాయణ,జిల్లా ఎస్పి అజిత వెజెండ్ల చేతుల మీదుగా ట్రస్ట్ కార్యదర్శి రాజనేని రామానాయుడుకి ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ జాతిపిత మహాత్మా గాంధీజీకి విన్నవించుకుంటున్న మున్సిపల్ కార్మికులు....

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

జాతిపిత మహాత్మా గాంధీజీ మీరైనా మా సమస్యలను పరిష్కరించాలీ అంటూ గూడూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రోజు గూడూరు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బజారు వీధిలో నున్న జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నుండి ప్రకటన విడుదల చేయాలని, మున్సిపల్ రంగంలో పౌర సేవల ప్రైవేటీకరణ ఉపకరించుకోవాలని, హైకోర్టు ఆదేశాలు మేరకు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, మధ్యంతర మృతి వెంటనే ప్రకటించాలి, గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు, ఎక్స్ గ్రేషియా ఐదు లక్షల నుండి ఏడు లక్షలు పెంపు, హెల్త్ కార్డులు మొదలైన వాటికి జీవోలు జారీ చేయాలని, మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు హెచ్.ఆర్ పాలసీ అమలు,వీరి శ్రమను గుర్తిస్తూ అన్ని రకాల షరతులు మినహాయించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 1972 గ్రాడ్యుటి చెల్లింపు చట్టప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, పర్మినెంట్ సిబ్బందికి సరెండర్ లీవులు, డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఆప్కాస్ లోని ఒప్పంద కార్మికులు రిటైర్మెంట్, దీర్ఘకాలిక అనారోగ్యశీ లేదా మరణించిన వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని ఎన్.ఎం.ఆర్, డైలీవేజ్,బదిలీ, కోవిడ్, అడిషనల్ వర్కర్స్, ఎం బుక్, క్లాప్ డ్రైవర్లు మరియు సులభ కాంప్లెక్స్ వర్కర్స్ తదితర పేర్లతో పనిచేస్తున్న వారందరికీ 2016 అక్టోబర్ లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అర్హులైన మున్సిపల్ కార్మికులందరికీ ఇ ళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని పై సమస్యలతో కూడిన వినతిపత్రం జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర నాయకులు ధారా కోటేశ్వరరావు, గూడూరు పట్టణ మున్సిపల్ సంఘ నాయకులు డి.మణెమ్మ, భూలోక మురళి, ఎన్.వెంకట రమణయ్య, డి. మహేంద్ర, గూడూరు సి.పి.ఎం పార్టీ శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్, సి.ఐ.టి.యు గూడూరు పట్టణ కార్యదర్శి బి.వి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# రుయా ఆసుపత్రిలో ఎం.పి. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన సేవ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఎం.పి. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆగస్టు 15వ తేదీ శనివారం తిరుపతిలోని ఎస్.వి.ఆర్.ఆర్. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (రుయా) ప్రాంగణంలో అన్నదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులు, ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సేవా భావంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఆహారం అందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మనోహర్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి జాయింట్ డైరెక్టర్, సీఎస్ఆర్ఎంఓ డా. ఆర్.ఆర్. రెడ్డి, రుయా ఆసుపత్రి జనరల్ సర్జరీ విభాగానికిచెందిన డా. రోజా రమణి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎం.పి. చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎం నాగేంద్ర, టీమ్ మెంబర్స్ మధుసూదన్ , డాక్టర్ సురేష్ జనరల్ సర్జెన్,రాజశేఖర్, రవీంద్రారెడ్డి ,వెంకట్, హరికృష్ణ ,అడ్వకేట్ వెంకట్ ,చిన్నబాబు, రంగయ్య, తేజ రెడ్డి, ప్రేమ్ కుమార్, శివ బాలాజీ, పరమేశ్వర్, శివ సాయి,నాగరాజు, రఘు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

## టిడిపి నాయకులు ఎస్.జె జువెలరీ అధినేత,పోట్లపూడి రాజేష్.



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట 15.

భారతదేశ స్వాతంత్ర కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు సమరించుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.జె జ్యువలరీ అధినేత, పోట్లపూడి రాజేష్ అన్నారు. శనివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం దర్గా వీధిలోని వ్యాపారస్తులందరూ కలిసి జాతీయ జెండాని ఎగరవేసి వందన సమర్పణ చేసి 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అశులు బాసిన అమరవీరులు త్యాగాలను,వారి ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట విమానాశ్రయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీసు సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ సిఐఎస్ఎఫ్,భద్రతా సిబ్బంది, అధికారులు జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయ అధికారులు,సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది,భద్రతా సిబ్బంది,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి దేవస్థానం 4వ వార్షికోత్సవం

## ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల ఆర్ఆర్ లేఅవుట్‌లోని శ్రీ కార్యసిద్ధి ఆంజనేయస్వామి దేవస్థానం 4వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భం గా ఆలయంలో ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక హోమాలు నిర్వహించి స్వామివారికి విశేష అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రారెడ్డి సతీమణి ముని కుమారి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

## -జనసేన పార్టీ,ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



ప్రజాభూమి ప్రతినిధి (నాయుడుపేట) ఆగస్టు 15.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సూళ్లూరుపేట నియోజకవర్గశీ నాయుడుపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు,వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ సమైక్యత,ప్రజాసేవ అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ కేశవరెడ్డి, నాయుడుపేట పోలేరమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబెర్ బాలుశెట్టి, పుట్టా భానుప్రకాష్,సోము, ఉపేంద్ర,జ్యోతిష్,చరణ్, కుమార్,శ్రీనాథ్,దినేష్ వీరమహిళ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి (నాయుడుపేట).

ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తిరుపతి జిల్లా నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి మాట్లాడుతూ అనేక మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా స్వాతంత్రం మనకు సిద్ధించిందని అన్నారు. స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా పని చేయాల్సిన అవసరం ఉందని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాణాల మునిరత్నం-2 పలువురు అధికారులు పాల్గొన్నారు. సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య విలువలు, దేశభక్తి, జాతీయ సమైక్యతను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉ ందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఉత్తమ సేవలకు ఎస్కే మౌలాలికి అవార్డు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడూరు ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్కే మౌలాలి ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డును అందుకున్నారు. నెల్లూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఎస్కే మౌలాలి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్కే షరీనా, ఆర్ఎంఓ డాక్టర్ పి. ప్రసూనాతో పాటు హాస్పిటల్ సిబ్బంది ఎస్కే మౌలాలిని అభినందించారు. బ్లడ్ బ్యాంక్‌లో ఆయన అందిస్తున్న సేవలను వారు ప్రశంసించారు.

# నచ్చనేరి గ్రామంలో అంగరంగ వైభవంగా ఆడి కీర్తిక వైభవం...



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం నచ్చనేరి గ్రామంలో ఆడి కీర్తిక సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా కావిడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి కుటుంబం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రతి కుటుంబం స్వామివారి కరుణా కటాక్ష ఆశీస్సులు పొందాలని ఈ కావిడి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని చిన్న పెద్దలు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# మేళచ్చూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- చిట్లు వెంకటరమణ ,కుటుంబం -2 దశాబ్దాల నిస్వార్ధ సేవకు అభినందనలు
- విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా -- ప్రభుత్వ విద్యకు ప్రోత్సాహం: దండి నరేంద్ర

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
మేళచ్చూరు గ్రామ వాస్తవ్యులు, ప్రస్తుతం అమరావతిలోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో పర్యవేక్షకులుగా పనిచేస్తున్న చిట్లా వెంకటరమణ ప్రత్యేక ఆహ్వానం మేరకు మేలచూరు మోడల్ ప్రైమరీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. కీర్తిశేషులు చిట్ల దొరస్వామి జ్ఞాపకార్థం గత 20 సంవత్సరాలుగా చిట్లా వెంకట రమణ కుటుంబం ఈ పాఠశాల విద్యార్థులకు , ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలు అభినందనీయం. ఈ సందర్భంగా జనసేన నాయకుడు దండి నరేంద్ర



మాట్లాడుతూ, స్వాతంత్ర దినోత్సవం గురించి వివరించిన తర్వాత విద్యార్థులకు అవసరమైన ట్యూషన్‌ను సొంత ఖర్చులతో అందించేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోని అర్హత కలిగిన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి ప్రయోజనాలపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచి, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం 85 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను వచ్చే విద్యా సంవత్సరంలో 120ంకు పెంచేలా అందరి సహకారంతో కృషి చేయాలని, తద్వారా పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేసి 10వ తరగతి వరకు విద్య అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ దిశగా విద్యాశాఖ పరంగా అవసరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు చిట్లా వెంకటరమణ సహకరిస్తామని తెలిపారు. మాజీ ఎంపీటీసీ సుబ్బరాయుడు విద్యార్థులను కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. అనంతరం దండి నరేంద్ర జన్మదిన వేడుకలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అల్పాహారం అందించడం జరిగింది.పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది, మేలచూరు గ్రామస్తులు, జనసేన నాయకులు లక్ష్మణ్, నవీన్, దివాకర్, రాఘవ, వెంకటాద్రి, అంకయ్య తదితరుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం --- మనందరి బాధ్యత అని జనసేన నాయకులు దండి నరేంద్ర పేర్కొన్నారు".

## గూడూరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
ఎందరో మహానుభావుల ప్రాణత్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని అటువంటి మహనీయులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అందరికీ సమాన హక్కులు కల్పించారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు ఆర్డిఓ అరుణకుమారి ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు ఎమ్మెల్యే గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు శాంతి కపోతాలను ఎగురవేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలనలో ప్రజలు ఎన్నో



ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది పోరాడి ప్రాణాలు అర్పించి స్వాతంత్రం తీసుకు వచ్చారని వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని గడచిన రెండేళ్లలో గూడూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు సంపూర్తిగా నిలిచిపోయిన పంబలేరు బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభిస్తున్నామని ఫ్లై ఓవర్ బ్రిడ్జి గురించి సెంట్రల్ గవర్నమెంట్ కు లెటర్ పంపించడం జరిగిందని తెలిపారు ఆర్డీవో అరుణకుమారి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకునేందుకు ఆగస్టు 15 పండుగల చేసుకుంటున్నామని ఆ మహనీయులను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ,నాయకులు కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య ,రహీం, సోమిశెట్టి చెంచురామయ్య, ప్రసన్నలక్ష్మి, లీలావతి, పలు శాఖల అధికారులు విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని తెలియజేస్తూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి కేరళ వాయిద్యం తీన్మార్ బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి పలు శాఖల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మరియు ఆర్డిఓ అరుణకుమారి ప్రశంసా పత్రాలు అందజేశారు పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ప్రారంభించి పరిశీలించారు ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు టిడిపి నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి డా.రామ్ దాస్ అతవాలే ని కలిసిన జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో...



ప్రజాభూమి ప్రతినిధి ఐరాల
కేంద్ర సాంఘిక న్యాయ సాధికారత శాఖ సహాయ మంత్రి మరియు రాజ్యసభ సభ్యుడు డా.రాందాస్ అతవాలే గారిని బాంద్రాలోని వారి స్వగృహం సంవిధాన్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో. ఈ సందర్భంగా మహేష్ స్వేరో మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా పేద,దళిత,బహుజన వర్గాల అభివృద్ధి కొరకు అలుపెరుగని కృషి చేస్తున్నకేంద్ర సాంఘిక న్యాయ సాధికారిక సహాయ మంత్రి డా.రామ్ దాస్ అతవాలే గారిని కలవడం చాలా సంతోషంగా ఉందని,కేంద్ర మంత్రిగా ఆయన 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి,దళిత, బహుజన సమస్యలు పలు అంశాలపై చర్చించడానికి భేటీ అయినట్లు తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి బాటలో నడుస్తూ ఎల్లప్పుడూ దళిత,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి చాలా గొప్పదని,ఆయన సేవలు దేశవ్యాప్తంగా అందించడం అభినందనీయమని తెలిపారు.

## రేణిగుంటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట,
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రేణిగుంట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి టీడీపీ,బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన పలువురికి స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ డి. పుష్పనాథన్, మైనారిటీ నాయకులు నవాబ్, అంబికాపతి, సాగర్,ఏలుమలై రెడ్డి,మేరీ,బీజేపీ నాయకులు ప్రేమ్ రెడ్డి,నరేష్ రాయల్, పురుషోత్తం ,వేణు,బొమ్మి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వీడ్కోలు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
చిత్తూరు పర్యటన ముగించుకుని అనంతరం తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల ఆనంద్ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా వీడ్కోలు పలకడం జరిగింది.కార్యక్రమంలో మండల అధ్యక్షులు



ప్రేమ రెడ్డి. ఉపాధ్యక్షులు రాజారాయల్. పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్. మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తం. జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు. వేణుగోపాల్. మండల యువ మోర్చా అధ్యక్షులు. బొమ్మి శ్రీకాంత్. నాయకులు భాస్కర్ హరీష్. రమణ రాయల్ తదితరులు ఉన్నారు

## ఘనంగా విజేత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్
విజేత ఇంగ్లిష్ మీడియం హై స్కూలులో నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు గాంధీ, నెహ్రూ, భారతమాత లాంటి వేషధారణలతో అలరించారు. పాఠశాల డైరెక్టర్ సుబ్బరామి రెడ్డి ప్రిన్సిపాల్ రామ్ ఉమా సింగ్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. డైరెక్టర్ విద్యార్థులనుఉద్దేశించి ప్రసంగించారు.. ప్రతీ ఒక్క విద్యార్థి ఒక సుభాష్ చంద్రబోస్ లాగా, ఒక వివేకానందుడు, అబ్దుల్ కలాం లాంటి వారి స్ఫూర్తితో



దేశ సేవ చేయాలని స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం
శనివారం ఉదయం సుమారు 08;15 గంటలకు తిరుపతి జిల్లా, రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుపతి--పచ్చికాపలం రహదారిలో, కూపుచంద్రపేట గ్రామం గల చైతన్య జూనియర్ కళాశాల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి టౌన్‌లోని గణపతి నగర్, ప్లాట్ నెం.43లో నివాసం



ఉంటున్న ఎన్. అల్లయ్య, వయస్సు 63 సంవత్సరాలు, తండ్రి పేరు లేట్ నరసయ్య, తన పని నిమిత్తం పచ్చికాపలం వైపు ఏపీ 03 బిపి 3915 నంబరు గల యమహా ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, అదే దిశగా వెనుక వైపు నుండి వస్తున్న ఏపీ 39 యు ఎక్స్ 3906 నంబరు గల టిప్పర్ వాహనం ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎన్. అల్లయ్య రోడ్డుపై కిందపడగా, తీవ్ర గాయాల కారణంగా అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలు, వాహనాల వివరాలు మరియు ఇతర పూర్తి అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ అన్నదాన సేవ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం తిరుపతి టీ.కె. స్ట్రీట్ సమీపంలోని కొత్త వీధి వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో



పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోడ్డిండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమానికి విద్వాస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ జయచంద్ర రెడ్డి అన్నదాతలుగా సహకరించారు. "సేవే లక్ష్యం -- సమాజమే స్ఫూర్తి" అనే నినాదంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదానాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఫౌండర్ తపసి మురళి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పొన్నా రవికుమార్, సభ్యులు అనిల్ కుమార్, శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త వినోద్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ప్రజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎంఈఓ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకు న్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడగాఅధికారులు, సిబ్బంది జాతీయ గీతాలాపన చేసి దేశభక్తిని చాటారు. భారతదేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన



మహనీయుల సేవలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజా సేవల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## అవార్డు అందుకున్న మయూరి శ్యామ్ యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
80 వ స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా గూడూరు మరియు పరిసర ప్రాంతాల్లో శ్రీకృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బండి శ్యామసుందరరావు అలియాస్ మయూరి శ్యామ్ యాదవ్



ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మరియు గూడూరు డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి యం. అరుణ కుమారి గారి చేతులు మీదుగా స్వీకరించడమైనది.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కానిపాకం నందు ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు
చిత్తూరు జిల్లా పూతల పట్టు నియోజకవర్గం ఐరాల మండలం అగరంపల్లి ఆర్చి నుండి 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్మీ అసోసియేషన్ ఫౌండర్ జి. లోకేష్ ఆధ్వర్యంలో కాణిపాకం హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జి. లోకేష్ మన భారత త్రివిధ దళాలు ఆర్మీ నేవీ ఎయిర్ఫోర్స్ వాళ్ళు దేశం కోసం మండుటెండల్లో, మంచు కొండల్లో, రాత్రి, పగలు అనక దేశం కోసం సరిహద్దుల్లో నిరంతరం సేవ చేస్తూ, పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, భూకంపాలు, వరదలు వచ్చినప్పుడు ఆర్మీ సిబ్బంది ముందుండి, రిస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తామని అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు, కాణిపాకం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పెరుమాళ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాలీకి సహకరించిన ఆర్మీ సిబ్బందికి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తులసి రామ్, పిడి నాగరాజు, ఆర్మీ ఉద్యోగులు మనోజ్ కుమార్, దుర్గాప్రసాద్, హేమంత్, లక్ష్మీ ప్రసాద్, భార్గవ్ రామ్, ఉపాధ్యాయులు వినోద్ బాబు, మాధవరెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీలత, సతీష్ కుమార్, సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
ఎంతోమంది ప్రాణత్యాగా ఫలితంగా దేశానికి స్వతంత్రం వచ్చిందని వారి త్యాగాలను దేశ ప్రజలందరూ గుర్తుంచుకోవాలని దేశాభివృద్ధికి సహకరించాలని గూడూరు సీనియర్ సివిల్ జడ్జ్ రాజేష్ వెల్లడించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గూడూరు పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో జడ్జిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు వన మహోత్సవంలో పాల్గొని మొక్కలను నాటారు లాయర్లు సిబ్బందికి స్వీట్లు అందించారు జడ్జ్ రాజేష్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ కష్టాల నుండి విముక్తి కలిగించేందుకు ఎంతోమంది స్వాతంత్ర పోరాటంలో పోరాడి ప్రాణాలు అర్పించారని వారందరినీ స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు 2047 సంవత్సరానికి భారతదేశం నెంబర్ వన్ స్థానంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం టార్గెట్గా నిర్దేశించిందని అందరూ దీనికి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్జిలు వెంకట నాగ పవన్ ,మధుబాబు, లాయర్లు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
శ్రీ శక్తి పథకం ప్రారంభమై సంవత్సరం పూర్తయిన సందర్భంగా గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వచ్చి ప్రయాణికులతో బస్సులో ప్రయాణించారు బస్సులో ఉన్న మహిళలతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు సమ



స్యలను అడిగి తెలుసుకున్నారు గత వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి లేదని కూటమి ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసన్నలక్ష్మి ,మట్టం శ్రావణి ,లీలావతి, భారతి, కల్పన ,రహీం ,కిరణ్ కుమార్, రహీం ,చంద్రమౌళి, వైయస్సార్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అభయ్ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి పట్నంలోని బహుదూర్ పేట, ఉప్పు వీధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సంజీవరాయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఈరోజు భక్తిశ్రద్ధలతో జరిగింది. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర దక్షిణాయనం శ్రావణమాసం శుద్ధి తదియ అనగా ఈరోజు ఉదయం 8 గంటలకు మహా గణపతి పూజతో ప్రారంభమైంది, తర్వాత ఆదిత్యాది నవగ్రహ,



పంచపాలక, అష్ట దిక్పాలక సీతారామ స్వామి వార్లకు, అలాగే మూల విరాట్ శ్రీ సంజీవరాయ స్వామి వారి స్వరూపమైన ఆంజనేయ స్వామి వారికి ఆవాహన మూల బీజాక్షర జపహోమములు, స్వామివారి సంప్రోక్షణ కళా వహహన జరిగినది. ఆంజనేయ స్వామి వారి కళా దర్శనం ఉత్తర నక్షత్రాయుక్త కన్యా లగ్నం పుష్కరాంశం నందు ఉదయం 11:40 గంటలకు అభిజిత్ లగ్నం నందు విగ్రహ ఆవిష్కరణ జరిగి, భక్తులకు దర్శనం ఇచ్చారు. జై ఆంజనేయం, జైశ్రీరామ్ నామస్మరణతో దేవస్థాన ప్రాంగణం మారుమోగిశీది. కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. అశేష భక్త జనాలు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్నారు

## అందరి సహకారంతో తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తా.

### నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.జయకృష్ణ.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా శనివారం జయకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కు కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. బాధ్యతలు



స్వీకరించిన ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతోనే తిరుపతి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టానని, ఎంతో అదృష్టమని తెలిపారు. మునిసిపల్ విభాగంలో పనిచేయడం అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని అందరి సహకారంతో ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక టార్గెట్ పెట్టుకుని సమయపాలన పాటిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల కొరకు నిరంతరం పని చేస్తామని తెలిపారు. నగర అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. మాజీ డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రామచంద్ర రెడ్డి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు పార్వతిప్రియ, మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, ఉద్యానవన శాఖధికారి హరికృష్ణ, మేనేజర్ హాసీమ్, పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కమిషనర్ కు అభినందనలు తెలిపారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు

ఆదివారం 16 ఆగష్టు 2026



## ఘనంగా దండి నరేంద్ర జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్ నా జన్మదిన వేడుకలు ఆత్మీయత, అభిమానంతో ఘనంగా జరగడం ఎంతో ఆనందంగా ఉంది. ముచ్చివోలు గ్రామంలోని మా ఇంటి వద్ద కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, జనసేన నాయకులు, జనసైనికులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ఆత్మీయుల మధ్య వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా కలుసుకుని ఆత్మీయంగా ముచ్చటించడం, అందరి సమక్షంలో కేక్ కట్ చేయడం, అనంతరం విందులో పాల్గొనడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని ఇచ్చింది. నా జన్మదినాన్ని తమ కుటుంబ వేడుకగా భావించి విచ్చేసి, ప్రేమాభిమానాలతో ఆశీర్వదించిన ప్రతి జనసేన నాయకుడికి, జనసైనికుడికి, స్నేహితుడికి, శ్రేయోభిలాషికి మరియు అభిమానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ ప్రేమ, ఆప్యాయత, ఆశీస్సులే నాకు మరింత ప్రజాసేవ చేయడానికి గొప్ప బలం, స్ఫూర్తి. లిప్రత్యేకంగా సూపరింటెండెంట్ చిట్ల వెంకటరమణ, జనసేన శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు ఉ ఆలయ బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ రామిశెట్టి, రేణిగుంట మండల



అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు, మాజీ వార్డు సభ్యులు భాషా, సీనియర్ నాయకులు పగడాల ప్రతాప్, పగడాల సుధాకర్, బొక్కిసం సుబ్రహ్మణ్యం, త్యాగరాజు, చందమామల కోటయ్య, వెంకటయ్య, మునికృష్ణ, జయకిషోర్, ఈశ్వర్, సాంబశివ, లక్ష్మణ్, నవీన్, దివాకర్, ధన, వెంకటర మణ, రాజా, మిథున్ షాలీ, మణి, గగన్, లోకేష్, శశి, సుబ్బు, రమేష్, సతీష్, తిలక్, మురగ, రమేష్ రెడ్డి, సలీం, నిఖిల్, మహేష్, ఇర్ఫాన్, రాజేష్, నాగరాజు, లత తదితర నాయకులు, కార్యకర్తలు మరియు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు. మీ అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతాను.

## ఎం. పై పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి ఐరాల

ఐరాల మండలం ఎం. పై పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం 80వ దినోత్సవ సందర్భంగా పూర్వ విద్యార్థి బాబీ సహకారంతో ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐరాల మండల వైసీపీ కన్వీనర్ బుజ్జి రెడ్డి, ముదిగోళం సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వీ పైపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజన సామాగ్రి, పుస్తక సామాగ్రి లను అందజేశారు. అలాగే గత సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మొదటి విద్యార్థి మానస కి 5000, రెండవ విద్యార్థి పవిత్ర కి 4000, మూడో విద్యార్థి భారత్ కి 3000 అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ 2 భాను ప్రసాద్, బుజిరెడ్డి, ముదిగోళం సురేంద్ర రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, బైపల్లి సురేందర్ రెడ్డి, మునస్వామి రెడ్డి, కేశవరెడ్డి, రత్నం రెడ్డి, గజేంద్ర రెడ్డి, వేణు రెడ్డి, భరత్, చందు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంతోనే దేశానికి నిజమైన స్వాతంత్రం

### సీపీఐ కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు : గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయ ప్రాంగణంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సీవీఆర్. కుమార్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఎదుట మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. సీపీఐ సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. స్వాతంత్ర సంగ్రామంలో అమరులైన యోధులను స్మరించుకోవాలన్నారు. వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు.పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలతో స్వాతంత్రం సిద్ధించి 80 ఏళ్లు గడిచినా నిజమైన స్వాతంత్రానికి దేశ ప్రజలు నోచుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు నాయకులు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినప్పుడు, మహిళలపై అఘాయిత్యాలు తగ్గినప్పుడు, యువతకు ఉద్యోగాల కల్పన, రైతుకు గిట్టుబాటు ధర, నిత్యావసర ధరలు సామాన్యులకు, పేదలకు సైతం అందుబాటులో ఉన్నప్పుడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని అన్నారు. యువత సమస్యల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాదాచారులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, మణి, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరిలో 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో ఆఫీస్, ఎంఈఓ ఆఫీస్, సబ్ రిజిస్టర్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, నీటిపారుదల శాఖ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం, బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, అలాగేతొండవాడ



పంచాయతీ పరిధిలోని లో జామియతున్ నిస్వాన్ అస్సలఫియా స్కూల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థినులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ ప్రదర్శనల ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అబ్దుల్ అజీజ్ షేక్, ప్రిన్సిపాల్ ముబారక్ జాన్, అకాడమిక్ హెడ్ షేక్ కలీమ్ పాల్గొన్నారు.

## విద్యాంధ్ర వైభవం.. శకటంలో సాక్షాత్కారం

### - ఏపీని అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అడుగులు

### - రాష్ట్ర సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

ఆంధ్రప్రదేశ్ నవ్య రాజధాని అమరావతిలోని నేలపాడులో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 ప్రభుత్వ శాఖలకు చెందిన శకటాల ప్రదర్శన నిర్వహించగా.. వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యా విప్లవం' అనే సందేశంతో రూపొందించిన పాఠశాల విద్యాశాఖ--సమగ్ర శిక్ష శకటం ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. ఏఐ, కోడింగ్, డిజిటల్ విద్యతో పాటు విద్యార్థుల్లో భాషా, సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తోంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాల పెంపునకు అనుగుణంగా పాఠశాల విద్యలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. తల్లికి వందనం పథకం ద్వారా 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ. 10,120.78 కోట్లు జమ చేయడంతో పాటు, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో లీడ్ పాఠశాలల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. 17,000 అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ, క్లిక్కర్ ఆధారిత డిజిటల్ బోధన, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇంగ్లిష్ మీడియం, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడంతో సుమారు లక్ష మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ప్రభుత్వ విద్యా సంస్కరణలకు లభిస్తున్న ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డులతో సత్కరిస్తూ వారిని మరింత ప్రోత్సహిస్తున్నారు. 2030 నాటికి 100 శాతం ప్రాథమిక అక్షరాస్యత సాధించడం, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పాఠశాల విద్యాశాఖ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు.

## సమరయోధుల పోరాట బలం-మన స్వాతంత్ర దినోత్సవం

### -కుల మత వర్గ ప్రాంత భేదాలు లేకుండా.. దేశం జరుపుకునే అతి పెద్ద పండుగ

ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

సమరయోధుల పోరాట బలం...అమరవీరుల త్యాగ ఫలాలతో బ్రిటిష్ పాలకులపై తిరులేని పోరాట విజయమే ఈ రోజు మనం దేశంలో అతి పెద్ద పండుగగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తెలిపారు. ఈ రోజు శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక బెరివారి మండపం కూడలిలో బీజేపీ నేతలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యాతిధిగా కోలా ఆనంద్ పాల్గొని మువ్వవెన్నెల జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ రాజకీయాలు, కులమతాలు, వర్గాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా చిన్న,




పెద్దల తేడలేకుండా మనమందరం ఐకమత్యంతో జరుపుకునే పెద్ద పండగయే స్వాతంత్ర దినోత్సవం. దేశం కోసం, ధర్మం కోసం, దేశాన్ని 2047 నాటికి ప్రపంచ అగ్రగామిగా భారతదేశంగా నిలుపుటకు కృషిచేస్తున్న మన నేటి పాలకులకు తోడ్పాటుగా ఉంటూ.. ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఐక్యత మరియు సోదరభావం మరింత పెరగాలని.. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి కండ్రిగ ఉమా, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, బోర్డు మెంబెర్ శ్రీమతి చాగాణం శైలజ, ఏరియా ఆసుపత్రి సలహా సభ్యులు గరికపాటి రమేష్, టీడీపీ పట్టణ కార్యదర్శి వజ్రం కిషోర్, టౌన్ బ్యాంకు వైస్ ఛైర్మెన్ నాగలాపురం గోవర్ధన్, సీనియర్ నేతలు జీవీ అమర్నాథ్, పిల్లారి బత్తినయ్య, శ్రీపురం సుధాకర్, ఇమ్మిడిశెట్టి మోహన్, వీరాస్వామి ఆచారి, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, భాగితి వెంకటేష్, జంగాలపల్లి వెంకట సుబ్బయ్య, పట్టణ యువమోర్చ అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, దళితమోర్చా అధ్యక్షులు గదిపాకుల యతీష్, పెద్దకనపర్తి సురేష్, డక్కిలి శివా, ఈడురు సురేష్, నైనారు శ్రీనివాస్, రాయదుర్గం యస్వంత్, నాగ శేషు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘనంగా విద్యార్థులకుపురస్కారాలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం.

ప్రజాభూమి ప్రతినిధి (నాయుడుపేట).

నాయుడుపేట శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు ఆధవరం నాగూరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల్లో 2026 పబ్లిక్ పరీక్షల్లో నాయుడుపేట మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన 10 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రెజరర్ బట్టా సుబ్రహ్మణ్యం మెమెంటోలు అందజేయగా, కె.వి. ప్రసాద్, ఆధవరం నాగూరయ్య, సిహెచ్. శశి తదితరుల ఆధ్వర్యంలో ఒక్కొక్క విద్యార్థికి రూ.1,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు.పురస్కారాలు అందుకున్న వారిలో సిహెచ్. శశి (అన్నమేడు) 588, ఏ. చందన (ఏ.ఎల్. సాగరం) 561, టీ. పూజిత (మేనకూరు) 575, సిహెచ్. జాహ్నవి (పుదూరు) 540, ఎస్. ప్రసన్న (పూడేరు) 519, కె. శివమణి (గొట్టిప్రోలు) 543, వై. తుష్యంత్ (కాపులూరు) 572, ఏ. ప్రదీప్ (నాయుడుపేట జెడ్పీహెచ్ఎస్) 563, సిహెచ్. భాను 587, కె. పల్లవి 587 మార్కులు సాధించారు. వీరిలో 8 మంది బాలికలు ప్రథమ స్థానంలో నిలవడం విశేషమని సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.పురస్కారాలు అందుకున్న 10 మంది విద్యార్థుల్లో 8 మంది బాలికలు ప్రథమ స్థానంలో



నిలవడం విశేషమని సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగంలో బాలికలు అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని అభినందించారు.విద్యార్థులను ఉద్దేశించి సంఘ సభ్యులు మాట్లాడుతూ, ఈ రోజు సాధించిన విజయం మీ విద్యా ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మార్కులు సాధించడం మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తిని అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ఇతర విద్యార్థుల్లో కూడా చదువుపై ఆసక్తి, పోటీ తత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సంఘ సభ్యులు పేర్కొన్నారు. పురస్కారం పొందిన విద్యార్థులు తమ విజయాన్ని ఇతరులకు స్ఫూర్తిగా మార్చుకోవాలని, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయాల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు.దేశభక్తి, విద్యార్థుల బాధ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పెర్నాటి వెంకటేశ్వర్లు, పి.డి. ఉదయ శంకర్, కె. ప్రమీలాదేవి, జయమ్మ, మునగాల గోపికృష్ణ, శంకర్ రాజు, తమ్మిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్.కె. కాలేషా జూనియర్, ఎస్.కె. కాలేషా సీనియర్, మనోహర్, సాయిబాబా, హ. సుబ్రహ్మణ్యం, శశిధర్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిరంలో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### -జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ

ప్రజా భూమి ప్రతినిధి, కార్వేటినగరం

చిత్తూరు జిల్లా కార్వేటి నగరం సరస్వతి శిశు మందిరం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తి మరియు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు కార్యక్రమానికి హాజరైనవారు దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ





ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి మరియు సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ విలువలు, గురుభక్తి, తల్లిదండ్రుల పట్ల గౌరవం మరియు సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను చిన్ననాటి నుంచే పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సరస్వతి శిశు మందిరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించే ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణ మొత్తం “భారత్ మాతాకీ జై”, “వందే మాతరం” నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీని ఘనంగా సత్కరించారు. దేశభక్తి, సంస్కృతి, విలువలతో కూడిన విద్య ద్వారా ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడంలో సరస్వతి శిశు మందిరం చేస్తున్న కృషిని పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ అభినందించారు.

## ఆచి మసాలా వారి ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి ఐరాల

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆచి మసాలా వారి ఆధ్వర్యంలో ఐరాల మండలం నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఆచి మసాలా వైస్ ప్రెసిడెంట్ పి.ఎన్ శ్రీనివాసన్ సహకారంతో ఆర్.ఎస్.ఎమ్ సురేంద్ర చొరవతో ఏ.ఎస్.ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రైజెస్ ఇవ్వడం జరిగింది. తరువాత పాఠశాలల్లోని పిల్లలందరికీ విద్యాసామాగ్రి వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఎమ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ తల్లిదండ్రులను,



గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలుగుతూ బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని అలాగే సమాజంలో పెరుగుతున్న మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. తర్వాత నాంపల్లి హైస్కూల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడానికి సహకరించిన ఆచి మసాలా వైస్ ప్రెసిడెంట్ పి.ఎన్ శ్రీనివాసన్ అలాగే ఆర్.ఎస్.ఎం సురేంద్ర కు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాడానికి తమకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు దేవ ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఓ రాజశేఖర్, ఎస్.ఓ లు ధనంజయ, హేమనాథ్, ప్రమోటర్ నరేంద్ర వర్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ,

గుణదలలోని ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి, డైరెక్టర్ (టెక్నికల్) ఆవుల మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ (ఫైనాన్స్) ఎస్. వెంకటేశ్వర్లు, సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎండీ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ, ఏపీసీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ రంగ అభివృద్ధితో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు పలు కీలక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద సుమారు 180 మెగావాట్ల సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్లు వెల్లడించారు.అలాగే, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వినియోగదారులకు డిస్కం వ్యయంతో సుమారు 2 లక్షల ఇళ్లలో 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసి గ్రిడ్‌కు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల అర్హులైన కుటుంబాలకు విద్యుత్ వ్యయం తగ్గడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సేవలను సులభంగా పొందేందుకు 1912 కాల్ సెంటర్‌తో పాటు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకోవచ్చని సీఎండీ తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గించాలని అధికారులను ఆదేశించారు.గత ఏడాది కాలంలో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో సుమారు 14,000 వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేసినట్లు సీఎండీ తెలిపారు. అదేవిధంగా, సుమారు 129 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు.ప్రతి ఉద్యోగి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో తన బాధ్యతలను గుర్తెరిగి అంకితభావంతో పనిచేయాలని సీఎండీ పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కృషి చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా విధులు నిర్వహించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.అనంతరం సంస్థలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులు, అధికారులు మరియు సిబ్బందికి సీఎండీ శ్రీ పి. పుల్లారెడ్డి పురస్కారాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఏపీసీపీడీసీఎల్ రాజూణాలా కంట్రోల్ రూమ్ నుంచి ఆన్‌లైన్‌లో విద్యుత్ సరఫరా నియంత్రణ ప్రక్రియను ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని కూడా సీఎండీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## పులివెందులలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసింది

ప్రజాభూమి, పులివెందుల

దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా పులివెందుల పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. సివిల్ కోర్టులో జడ్జ్ చంద్రశేఖర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ ప్రసంగించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మేజిస్ట్రేట్ అరుణ, సూపరింటెండెంట్ రాఘవేంద్ర నాయక్, సీనియర్ అడ్వకేట్లు పాల్గొన్నారు. తహసీల్దార్





కార్యాలయంలోతహసీల్దార్ నజీర్ అహ్మద్ జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. దేశ ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి పిలుపునిచ్చి స్వీట్లు పంపిణీ చేశారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మురళి నాయక్ జెండా ఎగురవేసి, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, పోలీసులు ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని సూచించారు. అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీరామ్,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో కూడా జెండా ఆవిష్కరణ, జాతీయ గీతం నిర్వహించారు. పట్టణమంతా చిన్నారులు, యువత జాతీయ జెండాలతోపాల్గొనడంతో ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజాభూమి, పులివెందుల



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ తనూజ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించి, గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గాంధీ, భగత్‌సింగ్, అల్లూరి, సుభాష్ చంద్రబోస్ తదితరుల త్యాగాల వల్లే నేడు మనం స్వేచ్ఛగా ఉన్నామన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కమిషనర్ తనూజ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంబరాల వెనుక ఎంతో మంది త్యాగం ఉందని, భావి తరాలకు సమరయోధుల చరిత్ర తెలియజేయడం మన బాధ్యత అన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఆర్వో ముని కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలిగా కీర్తి -దీపికా వేణురెడ్డికి కృతజ్ఞతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షురాలిగా కీర్తి నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం కీర్తి తో పాటు పలువురు వైకాపా నాయకులు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణురెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైకాపా బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలుగా అవకాశం కల్పించడం పట్ల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, దీపికా వేణురెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కేబీ శంకరయ్య, రాష్ట్ర వాలంటీర్ల విభాగం ప్రధాన కార్యదర్శి వరుణ్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ విభాగం సంయుక్త కార్యదర్శి ఫరూక్, పట్టణ కన్వీనర్ బాపూజీనగర్ శ్రీరాములు, నియోజకవర్గ యువజనవిభాగం అధ్యక్షులు మనోజ్ జూలియట్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం చందు, నాయకులు అంబేద్కర్ నగర్ నవీన్, నరసింహులు, శివా రెడ్డి, అయూబ్ బైగ్, భాను, బండి రాము, విక్కీ, రవి, బాబా, మధు, వెంకటేష్, బాలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవీర నారాయణస్వామి అంధుల ఆశ్రమం అందులకు అల్పాహారం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం, శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర పిసిసి డెలిగేట్, వేలూరు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆశ్రమం నిర్వాహకుడు, రామ్మోహన్ ప్రత్యేకంగా ఆహ్వానించారన్నారు . అనంతరం ఆశ్రమంలో వృద్ధుల సమక్షంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు ఎందరో మహానుభావులు మహనీయులు త్యాగాలకు పోరాటాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం లభించిందని మహాత్మా గాంధీ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో వీరుల త్యాగాలను మనం స్మరించుకోవాలని స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందడం మాత్రమే కాదు ప్రతి భారతీయుడు గౌరవంగా ధైర్యంగా బాధ్యతగా జీవించగలడం అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అనాథలకు పంపిణీ అనంతరం అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు

## - శ్రావణ మాస మహోత్సవాల్లో భక్తులకు సహాయ సహకారాలు

ప్రజాభూమి, చక్రాయపేట



శ్రావణ మాస మహోత్సవాలను పురస్కరించుకుని గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ యూనిట్--3, 4 వాలంటీర్లు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో సేవలందిస్తూ భక్తులు, ఆలయ సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు అనిత, కోటేశ్వరి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమన్నారు. శ్రావణ మాస మహోత్సవాల సందర్భంగా వాలంటీర్లు అందించిన సేవలను ఆలయ అధికారులు, భక్తులు అభినందించారు.

# పెళ్లిరోజున దివ్యాంగులకు అన్నదానం, ఆర్థిక సాయం

ప్రజాభూమి,పులివెందుల



స్థానిక రంగనాథస్వామి కూరగాయల మార్కెట్ వ్యాపారి సోము దశరథ్, రేవతి దంపతుల 16వ వివాహ వార్షికోత్సవంసందర్భంగా శనివారం దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ముద్దనూరు రోడ్డులోని దివ్యాంగుల టైలరింగ్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దంపతులు దివ్యాంగులకు భోజనాలు వడ్డించారు. అనంతరం శిక్షణ కేంద్రానికి చిరు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ, దశరథ్, రేవతి దంపతుల సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో శివరాం, సంయుక్త కార్యదర్శి శివాజీరాజారెడ్డి, టైలరింగ్ టీచర్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

## విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు



ప్రజాభూమి,పులివెందుల

80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గవర్నమెంట్ పాఠశాల (సత్రం బడి ) లో పులివెందుల మానవతా సభ్యులు చైర్మన్ డివి కొండారెడ్డి, ప్రెసిడెంట్ చవ్వా కృష్ణారెడ్డి, సెక్రటరీ గురు ప్రసాద్ పాఠశాల లో విద్యార్థులు నైతిక విలువలుఅనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో పాల్గొని విజేతలుగా నిలచిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానములు సాధించిన విద్యార్థులకు బహుమతులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమ చరిత్ర ను విద్యార్థులకు తెలియజేస్తూ, నైతిక విలువలు పాటిస్తేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని వక్తలు తెలియజేశారు. స్వాతంత్ర ఉద్యమ చరిత్ర, జాతీయ జెండా చరిత్ర, జాతీయ గీతాలు, దేశ నాయకుల పై కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానము తెలిపిన విద్యార్థులందరికీ బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల ఎంఈఓ చంద్రశేఖర రావు , పాఠశాల ఇంచార్జ్ రవీంద్ర , పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బి వి కృష్ణారెడ్డి, రీజనల్ కన్వీనర్ ముక్కోటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన పెంపొందాలి- హెచ్‌ఎం నాగేంద్రకుమార్

ప్రజాభూమి, చక్రాయపేట



మండలంలోని ఉప్పలవాండ్లపల్లె గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, విలువలు, దేశభక్తి, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ఆదర్శవంతులుగా ఎదగాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడంతోపాటు ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేశారు. జాతీయ పతాకం, పేపర్ కటింగ్ డిజైన్లు, స్వాతంత్ర్య దినోత్సవ భావాలను ప్రతిబింబించే పలు సన్నివేశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కేవీ. సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జాతీయ పతాకావిష్కరణ చేసి.. జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు అందరితో కలిసి జిల్లా కలెక్టర్ వందేమాతరం ఆలపించారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, తదితరులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గత 10 నెలల కాలంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది అందరూ బాగా పనిచేశారని వారి సేవలను కొనియాడారు. ఆ తరువాత అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మాలోల, ట్రెజరీ డిడి రమణయ్య, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు వసంతలత, రియాజుద్దీన్, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డిఎస్ఓ శోభారాణి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ మదనమోహన్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని భాకరాపురం లోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇంచార్జ్ వైఎస్ మదనమోహన్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులివెందుల వైకాపా ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డి,మాజీ చైర్మన్ చిన్నప్ప,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోడి రమణలు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించిదేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివి. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వతంత్రంగా బతుకుతున్నాం అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, కనక, రాజేష్ నాయుడు, దాసరి ఈశ్వరయ్య, శ్రీరాములు, సోపాల వీర, ఆర్టీసీ జయరాములు, బ్యాటరీల ప్రసాద్, కొంగనపల్లి విజయ్ కుమార్ తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్లూరు సుబ్బారావు విగ్రహాన్ని పరిరక్షించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఇందిరాగాంధీ పార్కులో ఉన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కల్లూరు సుబ్బారావు విగ్రహం శిథిలావస్థకు చేరిందని, దానిని వెంటనే పరిరక్షించి సద్భావనా సర్కిల్‌లో ఘనంగా పునఃప్రతిష్ఠించాలని పలువురు ప్రజాసంఘాల నాయకులు కోరారు. శనివారం ఇందిరాగాంధీ పార్కులో శిథిలావస్థలో ఉన్న కల్లూరు సుబ్బారావు విగ్రహాన్ని పరిశీలించిన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడి విగ్రహం నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమన్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెంటనే స్పందించి కల్లూరు సుబ్బారావు విగ్రహం పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇందిరాగాంధీ పార్కులోని విగ్రహాన్ని సద్భావన్ సర్కిల్‌కు తరలించి, అక్కడ గౌరవప్రదంగా ప్రతిష్ఠించడంతో పాటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ విషయంలో ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, లైఫ్ వరల్డ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, ముస్లిం నగర అధ్యక్షులు ఉమర్ ఫరూక్, ఆర్‌సీపీకి చెందిన శ్రీనివాసులు, మనో జూలియట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - విద్యార్థులు దేశసేవలో భాగస్వాములు కావాలి - డైరెక్టర్ విజయ్ ప్రకాష్

ప్రజాభూమి, వేంపల్లె

ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీప్రియ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేయడంతోపాటు కోర్సు పూర్తయ్యేలోపు ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యతగా దేశసేవలో భాగస్వామి కావాలని సూచించారు. క్యాంపస్‌లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం




దేశభక్తి గీతాలు, సాంస్కృతిక నృత్యాలు, యోగా ప్రదర్శనలు నిర్వహించగా విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా. పి. రవికుమార్, డీన్ అకడమిక్స్ అండ్ స్టూడెంట్ వెల్ఫేర్ రమేష్ కైలాస్, డా. జి. వెంకటేష్, ఆర్థిక అధికారి డాక్టర్ జి. రమేష్, స్పోర్ట్స్ విభాగం అధ్యాపకులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ చే విద్యార్థులకు బహుమతులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కార్యదర్శి విజయ్ కుమార్, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు విద్య, కార్యదర్శి స్వాతి, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## - విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకోవాలి

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని పాత గండి రోడ్డున ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. ఎన్. తులసిరెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, దేశభక్తుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను నేటి తరం గుర్తుంచుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ కొట్టె నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి చదివి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్
ఆదివారం, ఆగష్టు 16, 2026 12

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. అభివృద్ధి పథంలో కృష్ణా జిల్లా : మంత్రి కొల్లు రవీంద్ర






**రైతులు, బలహీనవర్గాలు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి కొల్లు రవీంద్ర**

**జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణజిల్లా

కృష్ణా జిల్లాలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు చేపడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం పోలీసు కవాతు మైదానంలో శనివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి మంత్రి జాతీయ జెండాను ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు కవాతును పరిశీలించారు.శాంతికి చిహ్నంగా ఆకాశంలో శాంతికపోతాలు, బెలూన్లు ఎగరవేశారు. జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న పి ఫోర్ మార్గదర్శిలు, మహిళ పారిశ్రామికవేత్తలు, ప్రగతిశీల ఆదర్శ రైతులను సత్కరించి జ్ఞాపికలు అందించారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, పోలీసులకు మెడల్స్ అందించి అభినందించారు.అదేవిధంగా వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, స్టాళ్ల ఏర్పాటు తిలకించి బహుమతులు అందించారు.ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడంతో పాటు అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం పారదర్శక విధానాలతో ముందుకు వెళ్తోందని అన్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున గృహ నిర్మాణ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా 2026-27లోనూ గృహ నిర్మాణ కార్యక్ర మాలను మరింత వేగవంతం చేస్తున్నామని చెప్పారు.మహిళల ఆర్థిక స్వావలం బనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పిస్తు న్నామని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రయోజనం కల్పిం చేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. మహిళల ఆర్థిక స్వయంప్రతిపత్తి కోసం అమలు చేస్తున్న పథకాలు, భద్రత, రక్షణకు తీసు కుంటున్న కఠిన చర్యలను పునరుద్ఘా టించారు.విద్యారంగంలో మౌలిక వసతులను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్ మెంట్‌తో పాటు ఇతర విద్యా సహాయ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.పేదలు, మహి ళలు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాం గులు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించి దేశ, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని మంత్రి ఆకాంక్షిం చారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె శ్రీధర్ రెడ్డి, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కె సాంబశివరావు, జి బాలసు బ్రమణ్యం, ఎస్ కరుణ కుమారి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారు లు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



## వన్నారు కానూరు ఉన్నత పాఠశాలలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

**ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతుల అందజేత**

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం మండలం, కానూరు పంచాయతీ పరిధిలోని జి. కానూరు, పెద్ద కానూరు, వన్నారు కానూరు గ్రామాల్లోని పలు ప్రభుత్వ కార్యాలయాలు మరియు పాఠశాలల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలకు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వన్నారు కానూరు ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఆయనకు విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మా ట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. 1947లో ఇదే రోజున సుమారు 200 సంవత్సరాల బ్రిటిష్ పాలన నుండి మన భారతదేశానికి విముక్తి లభించిందని గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల పోరాటాలను, త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు:గత సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 550 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గణపబత్తుల తిరు వెంకట లక్ష్మి అనే విద్యార్థినికి గోపు సత్యనారాయణ రూ. 10,000/- నగదు బహుమతిని అందజేశారు. అలాగే ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ. 2,000/-, తృతీయ ర్యాంక్ సాధించిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1,000/- చొప్పున (మొత్తం రూ. 2,000/-) నగదు పురస్కారాలను అందజేసి అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్, PACS అధ్యక్షులు గోపు ప్రతాప్ నరేష్ కుమార్, నాయకులు గోపు నగేష్, పీత రాము, దివి మహేష్, గోపు వెంకటరమణ, బొల్లిశెట్టి శివనాగరాజు, చిటికినేటి అయ్యప్ప, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, ఈవన సత్యనా రా యణ, మోకా శ్రీను, గణపబత్తుల నాగపాము, కమ్మగట్టి అశోక్, వీర చిన్న, గోపు కనక పెద్దిరాజులు, శేరు నరసింహం, పిచ్చయ్య, పెదసింగు వెంకటరమణ, మోకా నాగరాజు, చితికినేటి సీతారామయ్యలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్వర్ణ గ్రామ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంగినపూడి తీరంలో విషాదం సముద్రంలో గల్లంతైన యువ మత్స్యకారుడు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మంగినపూడి బీచ్ సమీపంలో శనివారం తెల్లవారుజామున తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. సముద్రంలో వేటకు వెళ్లిన వైయస్సార్ ఫిషర్ మెన్ కాలనీకి చెందిన పల్లెటి రాజు (25) అనే యువ మత్స్యకారుడు అలల దాటికి సము ద్రంలో పడిపోయి గల్లంతయ్యాడు.అకస్మాత్తుగా మారిన వాతావరణం – రాకాసి అలల అలజడిఈరోజు తెల్లవారుజామున రాజు తన తోటి మత్స్యకారులతో కలిసి బోటులో వేటకు బయలుదేరాడు. సముద్రంలోకి వెళ్లిన కొంతసేపటికే వాతావరణం ఒక్కసారిగా మారడంతో పాటు ఎగసిపడిన రాకాసి అలల తీవ్రతకు బోటు ఊగిపోయింది. ఈ క్రమంలో తీవ్రమైన అలజడికి అదుపుతప్పిన రాజు క్షణాల్లో సముద్రంలో పడిపోయినట్లు తోటి మత్స్యకారులు తెలిపారు.బాధితుడి వివరాలు: పల్లెటి రాజు (25)నివాసం: వైయస్సార్ ఫిషర్ మెన్ కాలనీ, మంగినపూడి బీచ్ప్రమాద వేళ: శనివారం తెల్లవారుజామునముమ్మరంగా గాలింపు చర్యలు సమాచారం అందుకున్న పోలీసులు మరియు రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగాయి. స్థానిక మత్స్యకారుల సహాయంతో పడవలు, వలల ద్వారా గల్లంతైన రాజు కోసం సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రమాదంతో వైయస్సార్ ఫిషర్ మెన్ కాలనీలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

## అమరుల త్యాగాలు స్మరణీయం : బండి రామకృష్ణ

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

జెండా ఆవిష్కరణ అనంతరం బండి రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమైన విశేషాలను పంచుకున్నారు:దేశ శ్రేయస్సే ధ్యేయం: భారత దేశ సంక్షేమం, సుభిక్షం, శాంతి, సమృద్ధి మరియు ఆవిర్భావ అభ్యున్నతితో పాటు ప్రపంచవ్యాప్తంగా సామరస్యం నెలకొనాలని ఆకాంక్షించారు. జాతీయ భావం అత్యవసరం: స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, ప్రతి పౌరుడూ గుండెల్లో దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.స్ఫూర్తిదాయక సందేశం: "దేశం నాకేమిచ్చిందని కాకుండా... దేశానికి నేనేం చేశాను" అనే భావన ప్రతి ఒక్కరిలో బలంగా కలిగినప్పుడే భారతదేశం ప్రపంచంలోనే అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని పేర్కొన్నారు.వేడుకలో పాల్గొన్న ముఖ్య నాయకులు & నాయకులుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రముఖులు: గడ్డం రాజు, వంపుగడవల చౌదరి, మహమ్మద్ సమీర్, కొట్టే వెంకట్రావు, గెడ్డాడ ప్రకాష్, ఈవన మణి బాబు, పలనియప్ప రెడ్డి కోటి, ఊచ చంటి, బొద్దుల పవన్, ముత్తిరెడ్డి పృధ్వీరాజ్, చిరంజీవి, వన్నెం రెడ్డి ప్రసాద్.ఇతర నాయకులు: చలమల శెట్టి రమేష్, వేముల రంగనాథ్, రామారావు, తోట భాస్కర్, ఏరువా హేమశ్రీ, ఉడుముల బుజ్జి, శాయన శివయ్య, కర్రీ మహేష్, జొన్నల ప్రసాద్, గంపల కృష్ణ, భవాని, తిరుమల శెట్టి రాజు, మంత్రి పృధ్వి, కందుల ఫణి, తోట రాజేష్, పుప్పాల నాని, పినిశెట్టి వేణు, రామ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## మంగినపూడి తీరంలో మత్స్యకారుడి గల్లంతు వేదనలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన వైయస్సార్సీపి నేతలు

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని ప్రసిద్ధ మంగినపూడి బీచ్‌లో విషాదం చోటుచేసుకుంది. సముద్రంలో వేటకు వెళ్ళి ప్రమా దవశాత్తు గల్లంతైన మత్స్యకారుడి ఘటన స్థానిక గ్రామంలో తీవ్ర విషాదా న్ని నింపింది. విషయం తెలుసుకున్న పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు శనివారం బాధితుడి నివాసానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు.గల్లంతైన మత్స్య కారుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో:మట్టా మోహన్ నాంచా రయ్య (నార్త్ మండల అధ్యక్షులు)బలగం వీర రాఘవయ్య (మండల ఉపాధ్యక్షుడు)చింతా గోవిందరాజులు (కృష్ణాజిల్లా మత్స్యకార సొసైటీ మాజీ అధ్యక్షుడు)తిరుమలశెట్టి ప్రసాద్ (గిలకలదిండి మాజీ కార్పొరేటర్)గణేశన రమేష్ బాబు (పార్టీ జిల్లా కార్యదర్శి)బొట్ల రాము (తాళ్ళపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు)వన్నెంరెడ్డి రామకృష్ణ (మంగినపూడి గ్రామ పార్టీ అధ్యక్షుడు)వీరితో పాటు పార్టీ నాయకులు గిరి, చిరంజీవి, నాగరాజు, సతీష్, మూర్తి రెడ్డి మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు బాధిత కుటుం బాన్ని కలిశారు.



అండగా ఉంటా మని భరోసా:బాధిత కుటుంబ సభ్యు ల ను ఓదా ర్చిన నాయకులు, గల్లం తైన మత్స్య కారుడి కోసం జరుగుతున్న గాలింపు చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో పార్టీ మరియు నాయ కత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని, ప్రభు త్వం నుంచి అందాల్సిన తక్షణ సహా యం మరియు సహాయక చర్యలు ముమ్మరం అయ్యేలా అధికారులతో మాట్లాడతామని భరోసా ఇచ్చారు.



## అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా మచిలీపట్నం అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షురాలు కరెడ్ల సుశీల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వృద్ధమాతలతో కలిసి ఆమె కేక్ కట్ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కరెడ్ల సుశీల మాట్లాడుతూ... వృద్ధులకు సేవ చేయడమే నిజమైన దేశసేవ అని, వారి ముఖాల్లో నవ్వులు చూడటానికే ఈ వేడుకలను ఆశ్రమ వాసుల నడుమ నిర్వహించామని పేర్కొన్నారు. వయోవృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, స్థానికులు పాల్గొని వృద్ధులకు తమ సంఘీభావాన్ని తెలిపారు.



## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన అథ్లెట్ గోవింద్ రాజు సాహస యాత్ర



**ఇండిపెండెన్స్ డే సందర్భంగా అల్ట్రా రన్ & సైక్లింగ్**

**160 కిలో మీటర్ల మేర సాగిన రన్ & సైక్లింగ్**

**మచిలీపట్నం నుండి విజయవాడకు 80 కి.మీల రన్**

**విజయవాడ నుండి మచిలీపట్నంకు 80 కి.మీల సైక్లింగ్**

**మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న గోవింద్ రాజు**

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ప్రముఖ అథ్లెట్, జాతీయ మోడర్న్ పెంటథ్లాన్ జాతీయ క్రీడాకారుడు గోవింద్ రాజు కొక్కిరి పాటి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను సొంతం చేసుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోవింద్ రాజు 160 కిలో మీటర్ల అల్ట్రాన్ ఫ్రీడమ్ ట్రిబ్యూట్ (రన్ & సైక్లింగ్) చేపట్టారు. ఈ రన్ & సైక్లింగ్ ను రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం రాత్రి జెండా ఊపి ప్రారంభించారు. మచిలీపట్నం నుండి విజయవాడ, తిరిగి విజయవాడ నుండి మచిలీప ట్నం వరకు ఈ సాహస యాత్ర సాగింది. 14గంటల 50 ని.ల వ్యవధిలో రన్ & సైక్లింగ్ పూర్తి చేసిన గోవింద్ రాజు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ను శనివారం జిల్లా కేంద్రం మచిలీపట్నంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్ ఛార్జ్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే జిల్లా అధికార యంత్రాంగం తరపున ప్రశంసా పత్రాన్ని మంత్రి అందజేశారు. గోవింద్ రాజుకు ఇతోధికంగా ప్రోత్సహించిన జిల్లా స్పోర్ట్స్ అధికారిణి ఝాన్సీని కూడా మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ నవీన్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండటంతో పాటు ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ప్రజలకు సందేశాన్ని ఇస్తూ గోవింద్ రాజు చేపట్టిన ఈ సాహస యాత్రను పలువురు అభినందించారు. మంత్రి రవీంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ గోవింద్ రాజుతో కలిసి కొంత మేర రన్ చేయడం విశేషం. అలాగే రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు డా. హసీమ్ బేగ్ తోపాటు స్పోర్ట్స్ అథారిటీ నుండి కోచ్ లు, క్రీడాకారులు గోవింద్ రాజుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. గోవింద్ రాజును ప్రోత్సహిస్తూ వారు కూడా రన్ & సైక్లింగ్ చేయడం విశేషం.



Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

ప్రజాభూమి
జనరల్
ఆదివారం, ఆగష్టు 16, 2026


# దేశభక్తితో జాతి సమైక్యతతో దేశాభివృద్ధికి పునరంకితం కావాలి




## 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దాలి
### రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు
### 13 మంది మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా జర్నలిస్టుకు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలంగా లభించిన స్వేచ్ఛను కాపాడుకుంటూ, దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. జాతి, మత, కుల, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా జాతీయ సమైక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గం, అల్లూరి సీతారామ రాజు, భగత్‌సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరత్వం, ఛత్రపతి శివాజీ స్ఫూర్తి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ భాయ్ పటేల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయుల దూరదృష్టి, త్యాగాల ఫలితం గానే నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలందరికీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించి, అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో మరో 20 ఏళ్లలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతాయని, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలవాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వాలకు బాసటగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్న మహాత్మాగాంధీ ఆశయాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధికి కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తలకు సన్మానం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 13 మంది మహిళా పారిశ్రామికవేత్తలను, అలాగే కొత్తపేట నియోజకవర్గంలో జర్నలిస్టుగా సేవలందిస్తున్న సాధనాల లక్ష్మిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా సత్కరించారు. అనంతరం మహిళా పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహించి వారి విజయాలను అభినందించారు. మహిళలు పారిశ్రామిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత ముందుకు వచ్చినప్పుడే దేశం సమగ్ర ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం 'ఒక కుటుంబం–ఒక పారిశ్రామిక వేత్త' లక్ష్యంతో పలు ఆర్థిక సహాయ పథకాలను అమలు చేస్తోందన్నారు. డ్వాక్రా, పొదుపు సంఘాల మహిళలకు రుణాలు, సబ్సిడీలతో పాటు స్త్రీనిధి, ఎస్సీ, ఎస్టీ ఉన్నతి పథకాల ద్వారా ప్రత్యేక సహాయం అందుతోందని తెలిపారు. టిఫిన్ సెంటర్లు, బ్యూటీ పార్లర్లు, మిల్లెట్ ఫుడ్ యూనిట్లు, పచ్చళ్ల తయారీ వంటి చిన్న తరహా వ్యాపారాలకు మెప్మా, డీఆర్డీఏ ద్వారా సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందుబాటులో ఉందన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి, బయోలాజికల్ ఇ. లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాట్ల మహిమ వంటి మహిళలు తమ ప్రతిభ, పట్టుదల, నాయకత్వ లక్షణాలతో వ్యాపార రంగంలో విజయాలు సాధిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయ రంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వంటి మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. పురుషులతో సమానంగా జర్నలిజం రంగంలో రాణిస్తున్న సాధనాల లక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. దేశ ప్రగతిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని, ప్రతి రంగంలో మహిళలు నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.




## శ్రీ కోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, కాజులూరు

కాజులూరు శ్రీ కోటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పాఠశాల చైర్మన్ డాక్టర్ దేగల నాగేంద్ర గారి అధ్యక్షతన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంధనపూడి మాజీ సర్పంచ్ దేగల తిరుమలవేణి , దేగల సత్యనారాయణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈసందర్భంగా తిరుమలవేణి సత్యనారాయణ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి విద్యా ర్థి స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు ప్రతినిధులని, వారు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని క్రమశిక్షణతో, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలలను సాకారం చేసే బాధ్యత నేటి తరంపై ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అమజాల సత్యదుర్గ మాట్లాడుతూ, “భారతదేశం అనగానే భారతదేశం అనగానే ఈ దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్, అల్లూరి సీతారామ రాజు,ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, దువ్వూరి సుబ్బమ్మ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయులు, వీరనారులు గుర్తుకు రావాలి” అని అన్నారు.వారి త్యాగం, ధైర్యం, దేశభక్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను గౌరవిస్తూ ప్రతి విద్యార్థి దేశ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ఆమె సూచించారు.దేశం మనకు ఏమిచ్చిందని కాకుండా, దేశానికి మనం ఏమి చేయగలం?” అనే ఆలోచనతో ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, పిరమిడ్లు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాదా కోటేశ్వరరావు , పీటీ సూర్యపాల్ , ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రామచంద్రపురం ఆర్డీవో సరళావతికి ఉత్తమ సేవా పురస్కారం




ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ను డివిజనల్ పరిపాలన అధికారి, ర్యూస్సీ సుగుణ కుమారి ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం.డి షఫీవుల్లా, డిప్యూటీ తాసిల్దార్ విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.ఆర్డీవో సరళావతికి ఉత్తమ సేవా పురస్కారం.రామచంద్రపురం ఆర్డీవో ఏ సరళావతి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీ జి.యం.సి.బాలయోగి స్టేడియం, అమలాపురంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంలో ఉత్తమ సేవా పురస్కారం అవార్డును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ట్రైనీ నిదియా దేవి చేతుల మీదుగా రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఏ. సరళవతి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు.మరో ఎనిమిది మందికి ఉత్తమ సేవా పురస్కారాలు. ఆర్డీవో సరళావతి తో పాటు రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ శాఖ నుండి 8 మంది ఉద్యోగులకు సైతం ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు.వారిలో రామచంద్రపురం తాసిల్దార్ కార్యాలయం నుండి డిప్యూటీ తాసిల్దార్ ఏ.చంద్రశేఖర్, సీనియర్ సహాయకులు పి.రామారావు, ఆర్డీవో కార్యాలయం నుండి జూనియర్ సహాయకురాలు .టి. విశాలాక్షి, డి ఫెర్ర్డ్..రాజు, ద్రాక్షారామ వీఆర్వో కె.సరంజ్యోతి, ఎర్రపోతవరం వీఆర్ఓ ఎల్.శ్రీనివాస్, ఆర్డీఓ ఆఫీస్ నుండి ఏ. బాలసుబ్రహ్మణ్యం, బుచ్చిమిల్లె చెందిన గ్రామ సహాయకులు. సత్యనారాయణ లకు ఉత్తమ సేవ పురస్కారాలు దక్కాయి వీరంతా జిల్లా జాయింట్ కలెక్టర్ ట్రైనీ నిదియా దేవి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతులమీదుగా అందుకున్నారు.

## అబ్దుల్ కలాం స్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వి ఆర్ పురంలోని అబ్దుల్ కలాం స్కూల్ లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో స్కూల్ కరస్పాండెంట్ యం.డి. సాదత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ వారి పాలన నుండి విముక్తి పొందామని మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ఎంతో మంది వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారి పోరాటం వల్లే ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నామని స్వాతంత్ర్యం తెచ్చిపెట్టడం ఎంత కష్టమో, దాన్ని కాపాడుకోవడం అంతకంటే ముఖ్యమని దేశ అభివృద్ధికి విద్యార్థులు మనం బాగా చదువుకోవాలని దేశం మనకు ఏమిచ్చిందని అని కాకుండా, దేశానికి మనం ఏమి చేయగలం అని ఆలోచించాలని మన జాతీయ జెండాను గౌరవిద్దామని దేశ ఐక్యతను కాపాడుకుందామని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ గా ఇందిరా సెంటర్ నుండి రాజీవ్ సెంటర్ వరకు వెళ్లారు. ఆ సెంటర్ లో విద్యార్థులు చేసిన నృత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రాములక్ష్మి , ఉపాధ్యాయులు రమ్య, లహరి, మీనా, అశ్విని, సుధారాణి, భవాని, కనక , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పట్టణంలో ఘనంగా స్వతంత్ర వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

80 వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో మునిసిపల్ కమీషనర్ కె. వి.ఆర్. ఆర్. రాజు జాతీయ పతకాన్ని ఆవిష్కరణ చేసారు. రామచంద్రపురం అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి బి. హెచ్ వి లక్ష్మీ కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద బార్ ప్రెసిడెంట్ కోటిపల్లి లోవరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు విద్యాసంస్థలైన జాతీయ కళాశాల ఉన్నత పాఠశాల డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఏం. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తిరుమలరావు, సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు కోర్టు సిబ్బంది మున్సిపల్ మేనేజర్ పి. ఎస్. ఆర్. మూర్తి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్. డేవిడ్ రాజు, ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆర్. పి. లు తదితరులు పాల్గొనియున్నారు.



## విఆర్ పురం ప్రజలకు అందుబాటులోకి వచ్చిన పోలీస్ స్టేషన్

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి, విభజన అయిన తర్వాత కూడా గత రెండు దశాబ్దాలుగా కూనవరం మండలంలో ఉన్న పోలీస్ స్టేషన్, శనివారం స్వతంత్ర దినోత్సవం రోజు నుంచి, స్థానిక రేఖపల్లి వద్ద నూతనంగా నిర్మించిన భవనం నుంచి పోలీస్ స్టేషన్ మండల ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటి వరకు కూనవరంలో రక్షకభట నిలయం ఉన్నప్పుడు మండల ప్రజలు, అదేవిధంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. నేటి నుంచి అందుబాటులోకి పోలీస్ స్టేషన్ రావటంతో మండల ప్రజలకు ఇప్పుడు ఆ ఇబ్బందులు తొలగిపోయాయి. నూతనంగా అందుబాటులోకి వచ్చిన పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సాదిక్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో, విద్యార్థిని విద్యార్థుల నడుమ ఘనంగా జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఎలాంటి పరిస్థితుల్లోనైనా లేదా ఒత్తిడిలోనైనా నేను ఎలాంటి మత్తు పదార్థాలను ఉపయోగించను అని, నా కుటుంబం, స్నేహితులు, సమాజాన్ని వ్యసనాల నుండి రక్షించేందుకు నా వంతు పూర్తి కృషి చేస్తాను, వ్యసనాలకు సంబంధించిన భారత ప్రభుత్వ అన్ని చట్టాలను పాటిస్తాను, నా పరిసరాలను పరిశుభ్రంగా, వ్యసన రహితంగా ఉంచుతానని ప్రతిజ్ఞ చేశారు.

## గాంధీజీ ఆశయాలను నేటి తరం కొనసాగించాలి



### ఉచ్చిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

ఆత్రేయపురం మండలం ఉచ్చిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శనివారం ఆవిష్కరించారు. వెత్సా అనిల్ కుమార్ తన తండ్రి వెత్సా సూర్యనారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, దేశభక్తి వంటి విలువలు నేటికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిపిత విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం లభించడం తన అదృష్టమన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరం అనుసరించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు.



2026 పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వెత్సా సత్యంసం నగదు పురస్కారాలు అందజేశారు. 558 మార్కులు సాధించిన కొల్లి బాబీకి రూ.10 వేలు, కె. పృథ్వీ దుర్గ సూర్య తేజ, మీకా వంశీ సాయి ప్రియాంకలకు చెరో రూ.5 వేలు, అయినవిల్లి శ్రీదేవి, మట్ట మౌనిక, మట్టా జ్ఞానేశ్వరి ఐశ్వర్య దేవిలకు చెరో రూ.2 వేల చొప్పున అందించారు. విద్యార్థులకు కాలేజీ బ్యాగులు, విద్యా సామగ్రిని కూడా అందజేశారు. విద్యార్థుల స్పోర్ట్స్ యూనిఫామ్ కోసం ఎమ్మెల్యే బండారు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కొత్తపేట మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ వెత్సా అనిల్ కుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు.

## రామచంద్రపురం సిఐ వెంకటనారాయణకు సేవా పతకం ప్రదానం



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

80వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటనారాయణ కి ఆంధ్రప్రదేశ్ పోలీస్ సేవా పతకం ప్రకటించింది. ఈమేరకు శనివారం అమలాపురంలోని జిఎంసి బాలయోగి గ్రౌండ్ లో జరిగిన స్వతంత్ర వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సభలో మంత్రి వాసంజోడు సుభాష్, కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,జిల్లా ఎస్పీ రాహుల్ మీనా చేతుల మీదుగా పతకంను సిఐ వెంకటనారాయణకు అందజేశారు.

## ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కప్పల సునీల్ కుమార్..

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట



విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, సమర్థవంతమైన వాదనలతో నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేస్తున్న రామచంద్రపురం 13వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ కు ఉత్తమ అవార్డు లభించింది. శనివారం 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అమలాపురం బాలయోగి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నదియాదేవి చేతుల మీదగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు ఆయనను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామచంద్రపురం కోర్టు సముదాయంలో మొక్కలు నాటిన జడ్జి లక్ష్మీ కుమారి

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు రామచంద్రపురం అదనపు జిల్లా కోర్టు సముదాయంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా జడ్జి బి. హెచ్ వి లక్ష్మీకుమారి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా లక్ష్మీ కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వయంగా మొక్కలు నాటి పెంచాలని తద్వారా పర్యావరణ పరిరక్షణ లో పాత్ర వహించాలని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ఎమ్.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు, కార్యదర్శి నీలం మధుసూదనరావు తోపాటు పలువురు న్యాయవాదులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు, కోర్టు సిబ్బందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం:డాక్టర్ లయిన్ జి.వి.రావు

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం



దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జీవి రావు అన్నారు. ఈ మేరకు శనివారంరామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థలలో అధినేత డాక్టర్ లయన్ జీవిరావు ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.



ఈ సందర్భంగా డాక్టర్ జి.వి. రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే ఈ స్వాతంత్ర్య ఫలమని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలన్నారు. నేటి యువత దేశాభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలని రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా" ఓ సైనిక" అంటూ మోడరన్ హైస్కూల్ బాలురు ప్రదర్శించిన దేశభక్తి గీతం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పిఎస్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్ , హైస్కూల్ కో-ఆర్డినేటర్ వై.రాజు , మోడరన్



విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందపల్లి శనేశ్వరస్వామి దేవస్థానంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామివారి దేవస్థానంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



అనంతరం పలువురు స్వాతంత్ర్య వక్తలు దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు, హాట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంధం సత్య వెంకట నాగాజి, దంగేటి సాయి నాగభూషణం, గవర వీర వెంకట సత్యనారాయణ, చిలకమర్తి అనంతలక్ష్మి సావిత్రి శ్రీనివాస్, కోటిపల్లి సుబ్బలక్ష్మి సుబ్రహ్మణ్యం, అర్చకులు, ఎక్స్‌అఫిషియో సభ్యుడు అయలూరి శ్రీరామమూర్తి, ఎంపీటీసీ సిద్దంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, మాజీ చైర్మన్ చింతం విజయకృష్ణ మోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామ పెద్దలు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.